## నీలగిరి ఎక్స్‌ప్రెస్
తెలుగు దిన పత్రిక

RNI - TELTEL/2023/87644

సంచిక : 172 | సంపుటి : 3 | తెలంగాణ | ఆంధ్రప్రదేశ్ | సోమవారం | 29-9-2025 పేజీలు -8 | వెల: రూ. 5.00


**నీలగిరి నిత్యపద్యం**

ఆటవెలది

నదులు కదలివచ్చు నరులదాహము దీర్ప
పండ్లనిచ్చుచెట్లు పరులకొరకె
పాలనిచ్చునంట పశువులెల్ల భువిన
పరులసేవనెపుడు మరువ బోకు

మీ
విజయప్రసాద్ నలుమాసు
తెలుగు బోధకులు,కవి

---


**విలేకరులు కావలెను**

తెలంగాణ &ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో (నీలగిరి ఎక్స్ ప్రెస్):
& చైతన్య గళం ఛానల్ లో పని చేయుటకు
- బ్యూరో ఇన్చార్జ్ లు- జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు -ఇన్చార్జ్ లు
- మండల రిపోర్టర్ లు
- క్రైమ్ రిపోర్టర్ లు
-జిల్లాల వారిగా ఆడ్ ఇన్చార్జ్ లు కావలెను. వివరాలకు మా WHATS APP నంబర్:-
9705770909 సంప్రదించండి.





# ఆసియాపై భారత్ తిలకం

## ఛేదనలో తిలక్ వర్మ వీరోచిత ఇన్నింగ్స్

- పాకిస్తాన్ 146/10,భారత్ 150/5
- ఫైనల్లో పాకిస్తాన్‌పై ఘన విజయం
- రికార్డు 9వ ఆసియా టైటిల్ వశం

హైదరాబాద్, సెప్టెంబర్ 28 (నీలగిరి ఎక్స్‌ప్రెస్): అభిషేక్ శర్మ (5) ఆరంభంలోనే అవుటయ్యాడు. శుభ్‌మన్ గిల్ (12) మళ్లీ నిరాశపరిచాడు. కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ (1) చేతులెత్తేశాడు. ఛేదనలో 20/3తో పీకల్లోతు ఒత్తిడిలో భారత్. గెలుపు గమనాన్ని నిర్దేశించే పవర్‌ప్లేలో పాకిస్తాన్ పైచేయి. టైటిల్ చేజారిందా? అనే అందోళన మొదలైన క్షణాలు..
కఠిన పరిస్థితుల్లో క్రీజులోకి వచ్చిన తెలుగు తేజం తిలక్ వర్మ (69 నాటౌట్) వీరోచిత ఇన్నింగ్స్‌తో చెలరేగాడు. సంజు శాంసన్ (24), శివం దూబె (33) జతగా విలువైన భాగస్వామ్యాలు నిర్మించిన తిలక్..భారత్‌ను గెలుపు బాటలో నడిపించాడు. తిలక్ వర్మ క్లాస్, మాస్ మేళవింపుతో కూడిన ఇన్నింగ్స్‌కు నెమ్మదిగా ఒత్తిడిలో చిత్తయిన పాకిస్తాన్ ఆసియా కప్‌లో ముచ్చటగా మూడోసారి భారత్ చేతిలో భంగపాటుకు గురైంది. తిలక్ దిద్దిన విజయంతో భారత్ రికార్డు తొమ్మిదోసారి ఆసియా కప్ విజేతగా అవతరించింది.

2 లో



# దేశానికే ఆదర్శంగా ‘కొండారెడ్డిపల్లి’

- ప్రతి ఇంటికీ ఉచిత సోలార్ ప్లాంట్
- రూ.134 కోట్ల అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు
- పాల్గొన్న మంత్రులు దామోదర రాజనర్సింహ, జూపల్లి కృష్ణారావు, వాకాటి శ్రీహరి



మహబూబ్‌నగర్ సెప్టెంబర్ 28 (నీలగిరి ఎక్స్‌ప్రెస్): సీఎం రేవంత్‌రెడ్డి స్వగ్రామమైన కొండారెడ్డి పల్లిలో ప్రతి ఇంటికీ, ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలకూ అన్నింటికీ ఉచితంగా సోలార్ ప్లాంట్లను ప్రభుత్వం ఏర్పాటు చేయడంతో గ్రామం విద్యుత్ స్వావలంభన సాధించి దేశంలోనే ఆదర్శ గ్రామంగా రూపుదిద్దుకుందని మంత్రులు దామోదర రాజనర్సింహ, జూపల్లి కృష్ణారావు, వాకాటి శ్రీహరి తెలిపారు. మరికొన్ని అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభంతో ఈ గ్రామం అభివృద్ధి దిశగా మరింత ముందడుగు వేస్తుందన్నారు.

-మిగతా 2 లో



# ముగ్గురు మావోయిస్టుల ఎన్‌కౌంటర్..

- ఛత్తీస్‌గఢ్ అడవుల్లో ఎదురుకాల్పులు

కొత్తగూడెం ప్రగతి

ఛత్తీస్‌గఢ్‌లో మరోసారి తుపాకులు గర్జించాయి. మావోయిస్టులు, భద్రతా బలగాల మధ్య ఆదివారం జరిగిన భీకరపోరులో ఓ మహిళ సహా ముగ్గురు మావోయిస్టులు నేలకొరిగారు. కాంకేర్ జిల్లా ఎస్పీ ఇంద్ర కల్యాణ్ కథనం ప్రకారం.. కాంకేర్ - గరియాబంద్ జిల్లాల సరిహద్దుల్లోని చింద్‌ఖడక్ గ్రామ సమీప అడవుల్లో మావోయిస్టులు ఉన్నారన్న సమాచారం మేరకు జిల్లా రిజర్వు గార్డ్ (డీఆర్‌జీ), బోర్డర్ సెక్యూరిటీ ఫోర్స్, రాష్ట్ర పోలీసు బలగాలు సంయుక్తంగా సెర్చింగ్ ఆపరేషన్ నిర్వహించాయి. ఈ క్రమంలో వారికి మావోయిస్టులు తారసపడి కాల్పులు జరిపారు.వెంటనే అప్రమత్తమైన జవాన్లు.. ఎదురుకాల్పులు జరిపారు. ఈ కాల్పుల్లో ముగ్గురు మావోయిస్టులు చనిపోయారు. ఘటనా స్థలం నుంచి మావోయిస్టుల మృతదేహాలతోపాటు ఒక ఎస్‌ఎల్‌ఆర్ రైఫిల్, ఒక 303 రైఫిల్, ఒక 12 బోర్ గన్, ఇతర వస్తు సామగ్రిని జవాన్లు స్వాధీనపరుచుకున్నారు. మృతుల్లో ఒక మహిళా మావోయిస్టు సైతం ఉంది. మృతులను గుర్తించినట్లు ఎస్పీ ఇంద్రకల్యాణ్ తెలిపారు. వారిలో సీతనాడి, రవాస్ ఏరియా కమిటీ కార్యదర్శి సర్వణ్ మడకం అలియాస్ విశ్వనాథ్, నగారి ఏరియా కమిటీ సభ్యుడు రాజేశ్ అలియాస్ రాఖేశ్ హేమ్లా, మేయిన్‌పూర్-నూవాపాడా ప్రొటెక్షన్ టీమ్ సభ్యురాలు బసంతి కుంజమ్ అలియాస్ హిద్మేగా గుర్తించినట్లు ఆయన వెల్లడించారు.

# భూములు గుంజుకోం..
# రైతులను మెప్పిస్తాం

## అవకాశం ఇస్తే ఫ్యూచర్ సిటీని న్యూయార్క్‌కు దీటుగా తీర్చిదిద్దుతా

- భాగ్యనగరం నుంచి బందర్‌పోర్ట్‌కు గ్రీన్‌ఫీల్డ్ రహదారి
- చెన్నై, బెంగళూరు నగరాలకు బుల్లెట్ రైళ్లు
- సింగరేణి కార్పొరేషన్ భవనాలకు పదెకరాలు కేటాయింపు
- 2026 డిసెంబర్‌లోగా పూర్తి చేయాలి
- భారత్ ఫ్యూచర్ సిటీ మీర్‌ఖాన్‌పేటలో ఎఫ్‌సీడీఏ భవనాలు, గ్రీన్‌ఫిల్డ్ రోడ్డు
- శంకుస్థాపనలో సీఎం రేవంత్‌రెడ్డి

**ఇక ఫ్యూచర్‌సిటీ నుంచే పాలన**



రంగారెడ్డి సెప్టెంబర్ 28 (నీలగిరి ఎక్స్‌ప్రెస్): ”రైతుల నుంచి అప్పనంగా భూములు లాక్కోం.. రైతులను ఒప్పించి, మెప్పించి ముందుకు వెళ్తాం. మీ తాతల ఆస్తులు గుంజుకునే ఆలోచన నాకు లేదు. భూమి విలువ ఏంటో, రైతు బాధలు ఏంటో అర్థం చేసుకునే వాడిని నేను. బాధితులకు పూర్తిగా న్యాయం చేసిన తర్వాతే భూములు తీసుకుం టాం’ అని సీఎం రేవంత్‌రెడ్డి రైతులకు హామీ ఇచ్చారు. డిసెంబర్‌లో యంగ్ ఇండియా స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ ప్రారంభించుకోబో తున్నామని, ఫ్యూచర్‌సిటీ అభివృద్ధి పనులను ఇక్కడి నుంచే సమీక్షించబోతున్నామని తెలిపారు. ఆదివారం రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలం మీర్‌ఖాన్‌పేట

-మిగతా 2 లో

# గ్రూప్-2 ఫలితాలు విడుదల

- ఎంపికైన వారి జాబితా వైబ్‌సైట్‌లో ఉంచిన టీజీపీఎస్సీ
- కోర్టు కేసు కారణంగా ఒక్క పోస్టు పెండింగ్




హైదరాబాద్

గ్రూప్ 2 ఫలితాలను తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీజీపీఎస్సీ) చైర్మెన్ బుర్రా వెంకటేశం ఆదివారం విడుదల చేశారు. మొత్తం 783 పోస్టులకుగానూ ఎంపికైన 782 మంది జాబితాను వెల్లడించింది. ఒక్క పోస్టును కోర్టు కేసు కారణంగా పెండింగ్‌లో పెట్టారు. మొత్తం 18 క్యాటగిరీలకు సంబంధించి ఎంపికైన వారి జాబితాను టీజీపీఎస్సీ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచినట్టు పేర్కొన్నారు. 2022లో గ్రూప్-2 నోటిఫికేషన్ విడుదల చేసిన టీజీపీఎస్సీ 2024 డిసెంబరులో రాత పరీక్ష నిర్వహించింది.

-మిగతా 2 లో

# యూఎస్ గోల్డ్‌కార్డ్‌పై.. భారతీయుల ఆసక్తి




- 30-40% మేర పెరిగిన విచారణలు
- వీరిలో అత్యధికులు సంపన్నులే
- హెచ్-1బీ ఆంక్షల నేపథ్యంలోనే

న్యూఢిల్లీ

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కొత్తగా ప్రకటించిన గోల్డ్ కార్డ్ పట్ల భారతీయులు ఆసక్తి చూపుతున్నారు. ప్రజాదరణ పొందిన నాన్ ఇమిగ్రెంట్ హెచ్-1బీ వీసా దరఖాస్తు రుసుమును 1 లక్ష డాలర్లకు పెంచిన నేపథ్యంలో ప్రత్యామ్నాయం కోసం భారతీయ ప్రతిభావంతులు చూస్తున్నారు. అమెరికా రెసిడెన్సీ పొందడానికి సత్వర మార్గమనే హామీని గోల్డ్ కార్డ్ ఇస్తుండటంతో భారతీయుల నుంచి విచారణలు 30-40 శాతం మేరకు పెరిగాయి. వీరిలో సంపన్నులు ఎక్కువగా ఉన్నారు. గోల్డ్ కార్డ్ జారీ కోసం ఎగ్జిక్యూటివ్ ఆర్డర్‌పై ట్రంప్ ఈ నెల 19న సంతకం చేశారు. 1 మిలియన్ డాలర్లు చెల్లించి ఈ కార్డును కొనుక్కోవచ్చు. సైన్స్, టెక్నాలజీ, ఇంజినీరింగ్, మ్యాథమెటిక్స్ నేపథ్యం గల మిడ్ కెరీర్ టెక్ ప్రొఫెషనల్స్ గోల్డ్ కార్డ్ పట్ల ఎక్కువగా ఆసక్తి చూపుతున్నారు.వ్యక్తిగతంగా 1 మిలియన్ డాలర్లు లేదా కార్పొరేట్ స్పాన్సర్‌షిప్ ద్వారా 2 మిలియన్ డాలర్లు అమెరికా ఖజానాకు ‘బహుమతి’

-మిగతా 2 లో



# వారంపాటు వర్షాలు..

- పలు జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ
- శుక్ర, శనివారాల్లో భారీ వానలు

హైదరాబాద్, సెప్టెంబర్ 28 (నీలగిరి ఎక్స్‌ప్రెస్): భారీ వర్షాలు రాష్ట్రాన్ని ఇప్పట్లో వీడే అవకాశాలు కనిపించడంలేదు. నైరుతి రుతుపవనాలు తెలంగాణపై చురుకుగానే కొనసాగుతున్నాయి. వాతావరణంలో పెరిగిన తేమ, అధిక ఉష్ణోగ్రతలలో సాయంత్రం సమయంలో క్యుములోనింబస్ మేఘాలు దట్టంగా ఏర్పడుతుండటంతో భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఉత్తర అండమాన్ ప్రాంతంలో 30న ఉపరితల ఆవర్తనం, బంగాళాఖాతంలో అక్టోబర్ 1న అల్పపీడననం ఏర్పడే అవకాశాలున్నాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం

-మిగతా 2 లో

# రేవంత్‌రెడ్డి నల్లమల్ల
# పులి కాదు..పిల్లి

## ఆల్మట్టి ఎత్తు పెంచుతుంటే సీఎం ఇంట్లో దాక్కున్నారా?

- పదవి కాపాడుకోవడానికే కర్నాటక కాంగ్రెస్ కుట్రలపై మౌనం
- కాంగ్రెస్, బీజేపీది తెలంగాణలో జాయింట్ వెంచర్ ప్రభుత్వం
- స్థానిక ఎన్నికల్లో ఆ రెండు పార్టీలను బొందపెట్టాలి
- అచ్చంపేట ‘జన గర్జన’ సభలో బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఫైర్



మహబూబ్‌నగర్ సెప్టెంబర్ 28 (నీలగిరి ఎక్స్‌ప్రెస్): ఆల్మట్టి డ్యామ్ ఎత్తు పెంచి పాలమూరును ఎడారిగా మార్చే కర్నాటక కాంగ్రెస్ కుట్రలను అడ్డుకోకుండా నల్లమల్ల పులి అని చెప్పుకొనే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి.. పిల్లిలాగా ఇంట్లో కూర్చున్నారని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే తారకరామారావు అన్నారు. రూ.70వేల కోట్లతో ఆల్మట్టి డ్యామ్ ఎత్తును మరో ఐదు మీటర్లు పెంచే కర్నాటక కుట్ర ఫలిస్తే తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌కు చుక్క కృష్ణా నీరు కూడా రాదని ఆందోళన వ్యక్తం చేశారు. ఆల్మట్టి నిర్మాణాన్నే ఉమ్మడి రాష్ట్ర

-మిగతా 2 లో

# 30న సద్దుల బతుకమ్మ

- తెలంగాణ సర్కార్ సర్క్యూలర్ జారీ



హైదరాబాద్

రాష్ట్రంలో బతుకమ్మ పండుగ నిర్వహణపై ప్రభుత్వం క్లారిటీ ఇచ్చింది. ఎంగిలి పూల బతుకమ్మ నుంచి లెక్క ప్రకారం తొమ్మిదో రోజు అనగా ఈ నెల 29 సోమవారం రోజున సద్దుల బతుకమ్మను నిర్వహించాలని కొందరు అర్చకులు చెబుతున్నారు. మరోవైపు 30న నిర్వహించాలని మరికొందరు సూచిస్తున్నారు. ఈ విషయంపై కొద్ది రోజులుగా అర్చకుల్లో నెలకొన్న ఈ సందిగ్ధా న్ని

-మిగతా 2 లో

# ఆస్టరాయిడ్‌పై అణు బాంబుతో దాడి!

- చంద్రుడిపైకి వేగంగా దూసుకొస్తున్న ఓ ఆస్టరాయిడ్
- చంద్రుడిని 2032లో ఢీకొట్టబోతున్నదని సైంటిస్టులు అంచన



2 లో

## ముగ్గురు మావోయిస్టుల ఎన్‌కౌంటర్..

(మొదటి తరువాయి)

ఈ ఏడాది మార్చి 11న జనరల్ ర్యాంకుల జాబితాను వెల్లడించింది. అభ్యర్థులను ఎంపిక చేసి ఇప్పటికే సర్టిఫికెట్ల పరిశీలన ప్రక్రియను పూర్తి చేశారు. తుది ప్రక్రియ ముగియడంతో ఈ గ్రూప్-2 ఉద్యోగాలకు సంబంధించిన తుది ఫలితాలను విడుదల చేశారు.

## యూఎస్ గోల్డ్‌కార్డ్‌పై.. భారతీయుల ఆసక్తి

(మొదటి తరువాయి)

గా ఇచ్చేవారికి గోల్డ్ కార్డు వస్తుంది. ఈ సొమ్మును తిరిగి చెల్లించరు. ఇది ఈబీ5 మాదిరిగా పెట్టుబడి ఆధారిత వీసా కాదు. ఈ సొమ్మును అమెరికన్ వాణిజ్య, పరిశ్రమలకు ఇచ్చే కంట్రిబ్యూషన్‌గా పరిగణిస్తారు. ఇప్పటికే 2.5 లక్షల మంది ఆసక్తి చూపుతున్నారని అమెరికా కామర్స్ సెక్రటరీ హొవార్డ్ లుట్నిక్ చెప్పారని సింఘానియా అండ్ కో మేనేజింగ్ పార్టనర్ రోహిత్ జైన్ తెలిపారు. ఇదిలావుండగా, ఎపోనిమస్ లా ఫర్మ్‌ను నడుపుతున్న ప్రాచీ షా మాట్లాడుతూ, గోల్డ్ కార్డ్ పట్ల దక్షిణాసియా క్లయింట్లలో ఆసక్తి తక్కువగా ఉందన్నారు. దీనికి కారణం నాన్ రిఫండబుల్ 1 మిలియన్ డాలర్లు చెల్లించాలనే నిబంధనేనని చెప్పారు. ఇమిగ్రేషన్ లాయర్లు స్పందిస్తూ, కొందరు భారతీయులు ఇతర దేశాలవైపు చూస్తున్నారన్నారు. ట్రంప్ మరోవైపు ప్లాటినం కార్డును తేవడానికి చూస్తున్నారు. ఈ కార్డు, రెసిడెన్సీ పర్మిట్ కోసం 5 మిలియన్ డాలర్లు కంట్రిబ్యూట్ చేయవలసి ఉంటుందని చెప్తున్నారు.

## వారంపాటు వర్షాలు..

(మొదటి తరువాయి)

వెల్లడించింది. ఆ ప్రభావంతో వారంపాటు ఉరుములు, మెరుపులు, బలమైన గాలులతో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని అంచనా వేసింది. అక్టోబర్ 3, 4 తేదీల్లో భారీ వర్షాలు కురుస్తాయని అధికారులు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలోని పలు జిల్లాలకు వారంపాటు ఎల్లో అలెర్ట్ జారీచేశారు. ఆదివారం వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నారాయణపేట జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసినట్టు తెలిపారు.

## 30న సద్దుల బతుకమ్మ

(మొదటి తరువాయి)

రాష్ట్ర ప్రభుత్వం తొలిగించింది. 30వ తేదీ మంగళవారం రాష్ట్ర వ్యాప్తంగా సద్దుల బతుకమ్మ నిర్వహించుకో వాలని అధికారిక ఆదేశాలు జారీ చేసింది. ఈ సందర్భంగా అన్ని జిల్లాల కలెక్టర్లు, స్థానిక అధికారులు ఏర్పాట్లు చేయాలని సూచనలు ఇచ్చింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు సర్క్యులర్ జారీ చేశారు.

## ఆస్టరాయిడ్‌పై అణు బాంబుతో దాడి!

**చంద్రుడిపైకి వేగంగా దూసుకొస్తున్న ఓ ఆస్టరాయిడ్**

**చంద్రుడిని 2032లో ఢీకొట్టబోతున్నదని సైంటిస్టులు అంచన**

వాషింగ్టన్, సెప్టెంబర్ 28

చంద్రుడిపైకి వేగంగా దూసుకొస్తున్న ఓ ఆస్టరాయిడ్‌ను అణు బాంబు దాడితో తుత్తునియలు చేయాలని 'నాసా' భావిస్తున్నది. రోదసిలో 'వైఆర్4' అనే ఆస్టరాయిడ్ చంద్రుడిని 2032లో ఢీకొట్టబోతున్నదని సైంటిస్టులు అంచనావేస్తున్నారు. దీనిని అడ్డుకునేందుకు ఒక మెగాటన్ న్యూక్లియర్ బాంబ్‌ను ఆస్టరాయిడ్‌పై ప్రయోగించాలని నాసా సైంటిస్టులు చెబుతున్నారు. 60మీటర్ల వెడల్పున్న ఈ ఆస్టరాయిడ్ ఒకవేళ చంద్రుడిని ఢీకొడితే.. దీని శకలాలు రోదసిలోకి దూసుకొస్తాయి. ఇవి చంద్రుడు, భూమి చుట్టూ తిరుగుతున్న అనేక శాటిలైట్స్, అంతరిక్ష కేంద్రాలను తాకే ముప్పు పొంచివుంది. చిన్న చిన్న పరిమాణంలోనివి కొన్ని భూమిని కూడా తాకొచ్చు. న్యూక్లియర్ బాంబు కాకుండా మరో ఆప్షన్.. 'కైనటిక్ ఇంపాక్టర్'తో ఆస్టరాయిడ్ దిశను మార్చొచ్చు. అయితే ఇందులో చాలా రిస్క్ ఉందని, మన అంచనా తప్పి.. ఆస్టరాయిడ్ భూమి మీదకు దూసుకొచ్చే ప్రమాదం కూడా ఉంటుందని నిపుణులు హెచ్చరించారు. ఆస్టరాయిడ్ కచ్చితంగా చంద్రుడిని ఢీకొనే అవకాశముంటే.. అణు బాంబు దాడి ఒక్కటే మార్గమని సూచిస్తున్నారు.

## దేశానికే ఆదర్శంగా 'కొండారెడ్డిపల్లి'

(మొదటి తరువాయి)

ఆదివారం నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం వంగూరు మండలం కొండారెడ్డిపల్లి గ్రామంలో ఎమ్మెల్సీ కూచుకుళ్ల దామోదర్‌రెడ్డి, ఎమ్మెల్యేలు డా.వంశీకృష్ణ, డా. కూచుకుళ్ల రాజేష్ రెడ్డి, డైరీ చైర్మెన్ గుత్తా అమిత్ రెడ్డి, కొండారెడ్డిపల్లి అభివృద్ధి కమిటీ చైర్మెన్ కృష్ణారెడ్డి, జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్‌తో కలిసి మంత్రులు పాల్గొని రూ.134 కోట్ల వ్యయంతో కూడిన పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. మరికొన్నింటికి శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రజాసంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా సీఎం నాయకత్వంలోని ఇందిరమ్మ ప్రభుత్వం దేశానికే ఆదర్శంగా ముందుకెళు తోందన్నారు. రాష్ట్రంలో విద్య, వైద్య సేవలు, యువతకు నైపుణ్యాభివృద్ధి వంటి అంశాలకు రాష్ట్ర ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యతనిస్తోందని తెలిపారు. కొండారెడ్డిపల్లిలో 516 గృహాలు, ప్రభుత్వ కార్యా లయాలు, ప్రభుత్వ పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలన్నింటికీ రూ.10.53 కోట్ల వ్యయంతో సోలార్ విద్యుత్ ప్లాంట్లు ఏర్పాటు చేసినట్టు చెప్పారు. గ్రామస్తులకు విద్యుత్ వినియోగంలో స్వాతంత్ర్యం కల్పించడమే కాకుండా ఆర్థిక ఆదాయాన్ని కూడా రాష్ట్ర ప్రభుత్వం కల్పించిందన్నారు. సోలార్ విద్యుత్ వల్ల పర్యావరణ పరిరక్షణ, ఆర్థిక ఆదాయంతో పాటు పునరుత్పత్తి శక్తికి కూడా దోహదం చేస్తుందని తెలిపారు. ప్రతి ఇంటి నుంచి నెలకు 360 యూనిట్లు విద్యుత్ ఉత్పత్తి అవుతుందని, దీంట్లో ఇంటి వినియోగానికి సుమారు 120 యూనిట్లు ఉపయోగిస్తే.. మిగిలినదాన్ని గ్రిడ్‌కు అనుసంధానం చేసినట్టు తెలిపారు. ఇందులో ప్రతి యూనిట్‌కు రూ.5.25 చెల్లించేందుకు విద్యుత్ పంపిణీ సంస్థ లబ్ధిదారులతో ఒప్పందం కుదుర్చుకుందన్నారు. సెప్టెంబర్ నెలలో మొత్తం గ్రామం నుంచి సుమారు ఒక లక్ష యూనిట్ల విద్యుత్‌ను గ్రిడ్‌కు పంపారని, తద్వారా గ్రామస్తులకు సుమారు రూ.5 లక్షల ఆదాయం సమకూరిందని తెలిపారు.

# ఆసియాపై భారత్ తిలకం

- పాకిస్తాన్ 146/10, భారత్ 150/5
- ఫైనల్లో పాకిస్తాన్‌పై ఘన విజయం
- రికార్డు 9వ ఆసియా టైటిల్ వశం




**దుబాయ్ సెప్టెంబర్ 28 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** తెలుగు తేజం తిలక్ వర్మ (69 నాటౌట్, 53 బంతుల్లో 3 ఫోర్లు, 4 సిక్స్‌లు) చితక్కొట్టాడు. ఉత్కంఠభరిత టైటిల్ పోరులో మిస్టర్ కూల్ ఇన్నింగ్స్ ఆడిన తిలక్ వర్మ అజేయ అర్ధ సెంచరీతో భారత్‌కు అద్వితీయ విజయాన్ని అందించాడు. తిలక్ వర్మకుతోడు శివం దూబె (33, 22 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్స్‌లు), సంజు శాంసన్ (24, 21 బంతుల్లో 2 ఫోర్లు, 1 సిక్స్) రాణించటంతో ఆదివారం దుబాయిలో జరిగిన ఆసియా కప్ ఫైనల్లో పాకిస్తాన్‌పై భారత్ 5 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. 147 పరుగుల లక్ష్యాన్ని 19.4 ఓవర్లలోనే ఛేదించిన భారత్.. రికార్డు 9వ ఆసియా కప్ టైటిల్‌ను సొంతం చేసుకుంది. తొలుత పాకిస్తాన్ 19.1 ఓవర్లలో 146 పరుగులకు కుప్పకూలింది. స్పిన్నర్లు కుల్‌దీప్ యాదవ్ (4/30), అక్షర్ పటేల్ (2/26), వరుణ్ చక్రవర్తి (2/30), పేసర్ జస్‌ప్రీత్ బుమ్రా (2/25) సమిష్టిగా రాణించారు. పాక్ ఓపెనర్లు ఫర్హాన్ (57, 38 బంతుల్లో 5 ఫోర్లు, 3 సిక్స్‌లు), ఫకర్ జమాన్ (46, 35 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్స్‌లు) మెరిసినా.. మిడిల్, లోయర్ ఆర్డర్ స్పిన్ మాయకు కుప్పకూలింది. ఆసియా కప్ ఫైనల్లో భారత్, పాకిస్తాన్ తొలిసారి తలపడగా.. టీమ్ ఇండియా అలవోక విజయం అందుకుంది.

**తిలక్ వర్మ షో**

147 పరుగుల ఛేదనలో భారత్ దారుణంగా తడబడింది. ఫామ్‌లో ఉన్న అభిషేక్ శర్మ (5) సహా శుభ్‌మన్ గిల్ (12), సూర్యకుమార్ యాదవ్ (1) తొలి నాలుగు ఓవర్లకే డగౌట్‌కు చేరారు. పాక్ పేసర్లు ఉత్సాహంలో విజృభిస్తున్న వేళ క్రీజులోకి వచ్చిన తిలక్ వర్మ (69 నాటౌట్) అసమాన ఇన్నింగ్స్ ఆడాడు. ఒత్తిడిలో ఎంతో సంయమనంతో ఆడిన తిలక్ ఆఖరు ఐదు ఓవర్లలో జూలు విదిల్చాడు. మూడు ఫోర్లు, మూడు సిక్సర్లు బాదిన తిలక్ 41 బంతుల్లో అర్ధ సెంచరీ సాధించాడు. తొలుత సంజు శాంసన్ (24)తో కలిసి నాల్గో వికెట్‌కు 50 బంతుల్లో 57 పరుగులు జోడించాడు. శివం దూబె (33)తో కలిసి ఐదో వికెట్‌కు 40 బంతుల్లోనే 60 పరుగులు పిండుకున్నాడు. దూబె సైతం రెండేసి సిక్సర్లు, ఫోర్లతో మెరువగా.. పాక్ బౌలర్లు ఒత్తిడిలో కూరుకున్నారు. ఆఖర్లో దూబె అవుటైనా.. రింకు సింగ్ (4 నాటౌట్) విన్నింగ్ షాట్‌తో లాంఛనం ముగించాడు. పాక్ బౌలర్లలో ఫహీమ్ అష్రాఫ్ (3/29) మూడు వికెట్లు పడగొట్టాడు.

**స్పిన్ మాయాజాలం**

టాస్ ఓడి తొలుత బ్యాటింగ్‌కు వచ్చిన పాకిస్తాన్‌కు ఓపెనర్లు ఫర్హాన్ (57), ఫకర్ జమాన్ (46) అదిరే ఆరంభం అందించారు. ఫర్మాన్ భారత బౌలర్లపై ఎదురుదాడి చేశాడు. మరో ఎండ్‌లో ఫకర్ జమాన్ చక్కటి సహకారం అందించాడు. ఫర్హాన్ దండెత్తటంతో స్పిన్నర్ కుల్‌దీప్ యాదవ్ తొలి రెండు ఓవర్లలోనే 23 పరుగులు సమర్పించుకున్నాడు. ఫర్హాన్ ఐదు ఫోర్లు, రెండు సిక్సర్లతో 35 బంతుల్లో అర్ధ సెంచరీ బాదాడు. ఫర్హాన్ జోరుతో పాకిస్తాన్ భారీ స్కోరు దిశగా సాగింది. పవర్‌ప్లేలో వికెట్ పడలేదు, దీంతో భారత బౌలర్లు ఒత్తిడిలో పడ్డారు. ఇన్నింగ్స్ పదో ఓవర్లో వరుణ్ చక్రవర్తి మాయకు ఫర్హాన్ నిష్క్రమించాడు. దీంతో భారత్ కాస్త తేరుకుంది.

**మాయ చేశారు**

పాకిస్తాన్ ఓ దశలో 113/1తో పటిష్టంగా నిలిచింది. 200 పరుగులపై కన్నేసిన పాక్‌ను బౌలర్లు సమిష్టిగా కొట్టారు. దీంతో పాక్ చివరి 9 వికెట్లను 33 పరుగులకే కోల్పోయింది. తొలుత తడబడిన కుల్‌దీప్.. తన ఆఖరు ఓవర్లో ఏకంగా మూడు వికెట్లు పడగొట్టాడు. వరుణ్ ఓవర్లో భారీ సిక్సర్ బాదిన ఫకర్ జమాన్.. తర్వాతి బంతికి వికెట్ కోల్పోయాడు. ఇక్కడ్నుంచి నిలకడగా వికెట్లు పడగొట్టిన భారత్.. మ్యాచ్‌ను చేతుల్లోకి తీసుకుంది. టాప్-3 బ్యాటర్లు ఫర్హాన్, ఫకర్, ఆయుబ్ (14) మినహా ఆ జట్టులో మరో బ్యాటర్ రాణించలేదు. హారీశ్ (0), సల్మాన్ (8), హుస్సేన్ (1), నవాజ్ (6), షహీన్ షా (0), ఫహీమ్ (0), రవూఫ్ (6)లు తేలిపోయారు. 19.1 ఓవర్లలో 146 పరుగులకు పాకిస్తాన్ కథ ముగిసింది. భారత బౌలర్లలో బుమ్రా (2/25), వరుణ్ (2/30), అక్షర్ (2/26), కుల్‌దీప్ (4/30) రాణించారు.

## భూములు గుంజుకోం.. రైతులను మెప్పిస్తాం

(మొదటి తరువాయి)



వేదికగా ఎఫ్‌సీడీఏ భవనం సహా రావిర్యాల నుంచి ఆమనగల్ వరకు నిర్మించనున్న రేడియల్ రోడ్లకు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌తో కలిసి సీఎం శంకుస్థాపన చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఆయన ప్రసంగించారు. 'ఇక సచివాలయంలో కాకుండా 'ఫ్యూచర్‌సిటీ ఆఫీసులో కూర్చొంటా.. నెలకు మూడు సార్లు ఇక్కడే ఉంటా' అని సీఎం తెలిపారు. పెట్టుబ డిదారులనే కాదు.. మొత్తం ప్రపంచాన్ని ఇక్కడికే రప్పిస్తానని, ఏ అభివృద్ధి కార్యక్రమమైనా నా ఇకపై ఇక్కడి నుంచే చేపడుతానని చెప్పారు.

తనతో పాటు ఉపముఖ్యమంత్రి భట్టి కూడా నెలకు నాలుగు సార్లు ఇక్కడికి వచ్చి తన కార్యకలాపాలను కొనసాగిస్తారన్నారు. సింగరే ణి సంస్థ కోసం 10 ఎకరాలు కేటాయించి, 2026 డిసెంబర్‌లోగా ఆఫీసును ప్రారంభించాల్సిం దిగా సంబంధిత అధికారులను ఆదేశించారు. విజయ దశమి మనకు విజయాలను చేకూరుస్తోందన్నారు. వాతావరణ శాఖ చెప్పినట్టు నాలుగైదు రోజుల నుంచి విపరీతమైన వర్షాల వల్ల ఎవరూ బయటికి వెళ్లలేదని, కానీ మంచి సంకల్పంతో చేపట్టిన 'నవ్య.. భవ్య.. భారత్ ఫ్యూచర్‌సిటీ' శంకుస్థాపన కోసం ఈ రోజు వర్షం సహకరించిందన్నారు. ఇక్కడ రేవంత్‌రెడ్డికి భూములున్నాయని ఆయన కోసమే నగరం కడుతున్నారంటూ చాలా మంది కుట్రలు, కుతంత్రాలు చేస్తూ ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. భూములుంటే భూమి మీదే ఉంటుందని, రహస్యంగా దాచుకోవడానికి నా దగ్గరేమీ లేదని, దానికి రికార్డులు ఉంటాయని, తన గురించో.. తన సహచర మంత్రుల గురించో ఆలోచన చేయడం లేదని, తామంతా రేపటి తరాల కోసమే ఆలోచన చేస్తున్నామని సీఎం ఉద్ఘాటించారు. 436 ఏండ్ల క్రితం కులీకుతుబ్ షాహీ హైదరాబాద్ నగరానికి పునాదులు వేసినప్పుడు చెరువులు, నదుల్లో ఏ విధంగా చేపల సమూహం ఉండేదో.. అదే విధంగా హైదరాబాద్ విరజిల్లాలని ఆకాంక్షించారు. అలాగే, నిజాం నవాబ్ 226 ఏండ్ల క్రితం సికింద్రాబాద్ ప్రాంతాన్ని అభివృద్ధి చేశారని తెలిపారు. ఆనాడు చంద్రబాబు, వైఎస్సార్ తమకెందుకు అనుకుని ఉంటే.. హైటెక్‌సిటీ, ఔటర్‌రింగ్‌రోడ్డు, శంషాబాద్ ఎయిర్‌పోర్టు వచ్చేవి కాదన్నారు. ఆనాటి నాయకుల ఆలోచన వల్లనే ఫార్మా, ఐటీ రంగంలో ప్రపంచంతో పోటీపడుతున్నామని తెలిపారు. న్యూయార్క్, జపాన్, సింగపూర్, దుబాయి తరహాలో ఫ్యూచర్‌సిటీ గురించి గొప్పగా చెప్పుకునేలా తీర్చిదిద్దుతామన్నారు. తమకు పదేండ్లు అవకాశం ఇస్తే.. న్యూయార్క్‌లో ఉన్నవాళ్లు కూడా ఫ్యూచర్ సిటీ గురించి గొప్పగా చెప్పుకునేలా అభివృద్ధి చేస్తామని స్పష్టంచేశారు. అలాగే, ఫ్యూచర్‌సిటీ నుంచి శ్రీశైలం వరకు 100 మీటర్ల రోడ్డు వేస్తున్నామని అన్నారు. ఇటు ఫ్యూచర్‌సిటీ నుంచి అటు బెంగళూరు వరకు రోడ్డు సహా బుల్లెట్ ట్రైన్ మంజూరు చేయించుకున్నామని తెలిపారు. దక్షిణ భారతదేశంలో పోర్టు లేని రాష్ట్రం తెలంగాణ మాత్రమేనని, ఈ కొరతను తీర్చేందుకు మచిలీపట్నం వరకు రోడ్డు వేస్తున్నామన్నారు. ఫ్యూచర్ సిటీ నుంచి అమరావతి మీదుగా చెన్నై వరకు బుల్లెట్ ట్రైన్‌కు కేంద్రం అనుమతి ఇచ్చిందన్నారు. ఫ్యూచర్‌సిటీలో ఓవర్‌హెడ్ విద్యుత్ లైన్లు కూడా తొలగించి, యూజీ కేబుల్స్ వేయబోతున్నట్టు చెప్పారు

## రేవంత్‌రెడ్డి నల్లమల్ల పులి కాదు..పిల్లి

(మొదటి తరువాయి)

ప్రభుత్వాలు వ్యతిరేకించిన విషయాన్ని గుర్తుచేశారు. ఆదివారం నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేటలో నిర్వహించిన 'బీఆర్‌ఎస్ జన గర్జన' సభలో కేటీఆర్ మాట్లాడారు. ఆల్మట్టి ఎత్తు పెరిగితే కొడంగల్ లిఫ్ట్, పాలమూరు ఎత్తిపోతలు, శ్రీశైలం డ్యామ్ నిరుపయోగంగా మారతాయన్నారు. దక్షిణ తెలంగాణను ఎండబెట్టే కుట్రలపై ఢిల్లీలో రాహుల్ గాంధీ, ఇక్కడ రేవంత్‌రెడ్డి ఎందుకు నోరు మెదపడం లేదని ప్రశ్నించారు. సీఎం పదవి కాపాడుకునేందుకే రేవంత్ మౌనంగా ఉన్నారని చెప్పారు. ఏ రోజుకైనా తెలంగాణ ప్రయోజనాల కోసం కొట్లాడేది ఒక్క కేసీఆర్ మాత్రమేనని స్పష్టం చేశారు. రేవంత్‌రెడ్డికి దమ్ముంటే కర్నాటక ముఖ్యమంత్రిని ఢిల్లీకి పిలిపించి రాహుల్ గాంధీతో మాట్లాడించి, ఆల్మట్టి ఎత్తు పెంపును ఆపించాలని సవాల్ విసిరారు. లేదంటే గులాబీ దండే స్వయంగా వెళ్లి అడ్డుకుంటుందని హెచ్చరించారు. కేసీఆర్‌కు పేరు వస్తుందన్న అక్కసుతో బీఆర్‌ఎస్ హయాంలో 90శాతం పూర్తయిన పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని కాంగ్రెస్ పక్కనపెట్టిందని విమర్శించారు. ఆ ప్రాజెక్టుతో ఏ సంబంధం లేని జైపాల్‌రెడ్డి పేరు పెట్టడం విడ్డూరంగా ఉందన్నారు. 70వేల ఎకరాలకు నీళ్లిచ్చేందుకు రూ.1350 కోట్లతో అచ్చంపేట లిఫ్ట్ ఇరిగేషన్ పథకాన్ని బీఆర్‌ఎస్ హయాంలో మంజూరు చేశామని, అచ్చంపేట బిడ్డ అని చెప్పుకునే రేవంత్‌రెడ్డి ఆ పథకాన్ని పూర్తి చేయకుండా పక్కన పెట్టారని ఆరోపించారు.

**స్థానిక ఎన్నికల్లో ఆ రెండు పార్టీలను బొంద పెట్టాలి**

ఆరు గ్యారంటీలను అమలు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణలోని ప్రతి వర్గాన్ని దారుణంగా మోసం చేసిందని కేటీఆర్ విమర్శించారు. కాంగ్రెస్ దోఖాను ప్రజలకు గుర్తుచేయడానికే 'కాంగ్రెస్ బకాయి కార్డు' ఉద్యమాన్ని ప్రారంభిం చామని అన్నారు. ఓట్లు అడగడానికి వచ్చే కాంగ్రెస్ నేతలను ప్రజలు ఈ బాకీ కార్డు చూపించి నిలదీయాలని, ఇదే ప్రజల చేతుల్లోని బ్రహ్మాస్త్రమని తెలిపారు. రియల్ ఎస్టేట్ దందాలతో వందల కోట్లు సంపాదిస్తున్న కాంగ్రెస్ నేతలు ఓటుకు రూ.5వేలు ఇచ్చినా, బాకీ డబ్బులు ఎప్పుడు ఇస్తారని నిలదీయాలని సూచించారు. కాంగ్రెస్ నేతలు డబ్బులిచ్చి ప్రమాణాలు చేయించినా, ఉత్తుత్తి ప్రమాణాలు చేసి కారు గుర్తుకే ఓటు వేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. యూరియా ఇవ్వకుండా, రైతుబంధు వేయకుండా, వడ్లకు బోనస్ ప్రకటించకుండా రేవంత్‌రెడ్డి రైతులను అరిగోస పెడుతున్నారని విమర్శించారు. తెలంగాణలో నడుస్తున్నది కాంగ్రెస్-బీజేపీ జాయింట్ వెంచర్ ప్రభుత్వమని కేటీఆర్ సంచలన ఆరోపణలు చేశారు. గతేడాది సెప్టెంబర్ 27న పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిపై ఈడీ దాడుల్లో నోట్ల కట్టలు దొరికాయని ప్రచారం చేశారని, కానీ ఆయన కాంగ్రెస్‌లో చేరి, ఏడాది గడిచినా ఈడీ నోరు మెదపడం లేదని, ఇదే వారి అవగాహనకు నిదర్శనమన్నారు.

**2025 సెప్టెంబర్ 29, సోమవారం తెలుగు పంచాంగం**




**మాసం - పక్షం**

ఆశ్వయుజ మాసం, శుక్ల పక్షం

**తిథిజ**

సప్తమి: Sep 28 2:27 PM Sep 29 4:32 PM

అష్టమి: Sep 29 4:32 PM Sep 30 6:06 PM

**నక్షత్రం**

మూల:Sep 29 3:54 AM Sep 30 6:17 AM

**శుభ సమయాలు**

అభిజిత్ ముహూర్తం: 11:42 AM - 12:30 PM

అమృతకాలం: 11:20 PM - 1:06 AM

**అశుభ సమయాలు**

రాహుకాలం: 7:38 AM - 9:08 AM

యమగండం: 10:37 AM - 12:06 PM

వర్జ్యం: 4:32 AM - 6:17 AM

గులికా: 1:35 PM - 3:04 PM

# ఆర్ఎస్ఎస్ విజయదశమి ఉత్సవం

## జాతీయశీల రక్షణపై అవగాహన



**హుస్నాబాద్, సెప్టెంబర్ 28 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో హుస్నాబాద్‌లోని వివిల్ రెడ్డి ఫంక్షన్ హాల్‌లో విజయదశమి ఉత్సవం ఘనంగా నిర్వహించారు. ఆయుధపూజతో ప్రారంభమైన ఈ కార్యక్రమానికి విశాల పరపతి సహకార సంఘం అధ్యక్షుడు బాలిశెట్టి శివయ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ప్రధాన వక్తగా పాల్గొన్న ఆర్ఎస్ఎస్ సిద్దిపేట జిల్లా సహకార్యవాహ తిప్పరమేని తిరుపతి మాట్లాడుతూ "ఆర్ఎస్ఎస్ 1925లో స్థాపితమై ఈ సంవత్సరం శతాబ్ది ఉత్సవాలు జరుపుకుంటోంది. సమరసత, స్వదేశీయత, పర్యావరణ పరిరక్షణ, కుటుంబ వ్యవస్థ, పౌరవిధులపై హిందువుల్లో అవగాహన పెంపొందించేందుకు కార్యక్రమాలు చేపడుతున్నాం" అని తెలిపారు.వ్యక్తిగత శీలం పెరిగినా జాతీయశీలం పెరగాల్సిన అవసరం ఉందని, స్వాభిమానం పెంపొందించేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో చిట్టి దేవేందర్ రెడ్డి, గంగం రాంరెడ్డి, దొడ్డిశ్రీనివాస్, కొత్తపల్లి అశోక్, పోతుగంటి వెంకట రెడ్డి, లక్కి రెడ్డి వీరారెడ్డి, కడవర్తి సత్యనారాయణ, పందిల్ల శంకర్, మల్కిరెడ్డి మోహన్ రెడ్డి, బత్తుల శంకర్ బాబు, ఎగ్గోజు వెంకటేశ్వర్లు, గారిశెట్టి ప్రకాష్, గుత్తికొండ విద్యాసాగర్, తోటసమ్మయ్య, బోడిగె వెంకటేష్, తగరపు లక్ష్మణ్, రాయికుంట చందు, దేవరాజు, కళ్యాణ్, బొమ్మగాని సతీష్, బొబ్బుల రవీందర్, బ్రహ్మానందరెడ్డి, రాజేంద్రప్రసాద్, పూదరి కిష్టమ్య, నాగిరెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, ఆషాడపు శ్రీనివాస్, పోలోజు రాజేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ విజయదుందుభి మోగిస్తోంది

- మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి



**వనపర్తి,సెప్టెంబర్ 28( నీలగిరి ఎక్స్ ప్రెస్):**
స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ విజయదుందుభి మోగించబోతోందని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు.
అచ్చంపేటలో కె.టి.ఆర్ ప్రజాగర్జన సభకు ఆయన వందలాది వాహనాలతో భారీ కాన్వాయ్‌లో నేతలు, కార్యకర్తలతో కలిసి బీఆర్ఎస్ జెండాలు ఊపుతూ ర్యాలీగా అచ్చంపేట సభకు బయలుదేరారు.ఈ సందర్భంగా నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ రెండేళ్ల పాలనపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత నెలకొన్నదని అన్నారు. కె.టి.ఆర్ సభకు స్వచ్ఛందంగా తరలివస్తున్న ప్రజల గుంపులు దీనికి నిదర్శనమని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ పట్ల ప్రజల్లో ఉన్న విశ్వాసం స్థానిక సంస్థల ఎన్నికల్లో ఘన విజయం సాధించేలా దారితీస్తుందని ఆయన నమ్మకం వ్యక్తం చేశారు.

# దూళికట్టలో దుర్గామాత సన్నిధిలో హెూమం,అన్నప్రసాద వితరణ



**ఎలిగేడు, సెప్టెంబర్ 28 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
మండలంలోని ధూళికట్ట గ్రామంలో నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని శ్రీ మాత శివ గణేష్ యూత్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం శ్రీ దుర్గా దేవి మండపం వద్ద హెూమం నిర్వహించారు. గ్రామంలోని భక్తులు, మహిళలు కుంకుమ అర్చన పూజ నిర్వహించడం జరిగింది. మహిళలు మంగళహారతులతో పెద్ద ఎత్తున తరలివచ్చి దుర్గాదేవికి భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు చేశారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉత్సవ కమిటీ నిర్వాహకులు అన్ని సౌకర్యాలు కల్పించారు. అనంతరం అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.. ఇటి కార్యక్రమంలో కమిటీ సభ్యులు మాడూరి ఆంజనేయులు ,భూసారపు సురేష్ గౌడ్, భోగ రమేష్ గౌడ్, సిహెచ్ శ్రీనివాస్, పవన్, కోటగిరి శ్రీకాంత్, మహిళలు యువకులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

# అనేక సమస్యలకు పరిష్కార మార్గం ఆర్ఎస్ఎస్





**ఆమనగల్, సెప్టెంబర్28(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
ఆమనగల్ ఖండంలోని విట్టాయిపల్లి గ్రామంలో రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) శాఖ ఆధ్వర్యంలో విజయదశమి ఉత్సవం ఆదివారం ఘనంగా నిర్వహించబడింది. ఆర్ఎస్ఎస్ స్థాపనకు 100 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా దేశవ్యాప్తంగా జరుగుతున్న శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఈ కార్యక్రమం నిర్వహించారు.ఈ ఉత్సవానికి ముఖ్య అతిథిగా గ్రామానికి చెందిన చీఫ్ ఎల్ఐసీ అడ్వైజర్ ఊరటి రామస్వామి హాజరై, ఆర్ఎస్ఎస్ అంటే గౌరవానికి ప్రతీక అని, చిన్నతనంలో శాఖలో పాల్గొనే అవకాశం రాకపోయినా, దేశభక్తికి సంబంధించిన విలువలు ఆర్ఎస్ఎస్ ద్వారా ప్రజలకు చేరుతున్నాయని పేర్కొన్నారు. కుటుంబ సమైక్యత, తల్లిదండ్రుల గౌరవం వంటి జీవన విలువలను ప్రతి ఒక్కరూ పాటించాలని పిలుపునిచ్చారు.ప్రధాన వక్తగా పాల్గొన్న నాగర్‌కర్నూల్ జిల్లా కార్యవాహ బొమ్మనమైన ఆంజనేయులు మాట్లాడుతూ, వ్యక్తి నిర్మాణం ద్వారా దేశ నిర్మాణం చేయడమే ఆర్ఎస్ఎస్ లక్ష్యమని, గత వంద సంవత్సరాలుగా అనేక సమస్యలకు పరిష్కార మార్గం చూపుతూ, హిందూ సమాజాన్ని సంఘటితంగా నిలబెట్టేందుకు కృషి చేస్తున్నదని వివరించారు. కుల భేదాలు లేకుండా హిందువులందరూ ఐక్యంగా ఉండాలని, ఆర్ఎస్ఎస్ ఏ రాజకీయ పార్టీకి లేదా మతానికి వ్యతిరేకం కాదని, దేశద్రోహ శక్తులకు మాత్రమే వ్యతిరేకమని స్పష్టం చేశారు. ఆర్ఎస్ఎస్ స్థాపకుడు డాక్టర్ హెడ్గేవార్ స్వాతంత్ర పోరాటంలో పాల్గొన్న మహనీయుడు అని, ప్రకృతి విపత్తులు, అనుకోని ప్రమాదాల సమయంలో స్వయంసేవకులు ముందుండి సేవలందిస్తారని తెలిపారు. శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా 'పంచ పరివర్తన' అనే ఐదు లక్ష్యాలతో ముందుకు సాగుతున్నామనిసామాజిక సమరసత, కుటుంబ ప్రబోధన్, స్వదేశీ, పర్యావరణ పరిరక్షణ, పౌర విధుల పాటింపువివరించారు.ఈ కార్యక్రమంలో ఖండ సంఘచాలక్ భావండ్ల అంజయ్య, ఉప్పుల నర్సింహా, వద్ది నిరంజన్, శ్రీను కొండయ్య, ప్రవీణ్ బన్నే నర్సింహా, వెంకట్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, మల్లేష్, బంటీ, జీవన్ తదితరులు పాల్గొని విజయదశమి ఉత్సవాన్ని ఘనతతో నిర్వహించారు.

# దేపావత్ మోత్య నాయక్ సేవలు మరువలేనివి



**కడ్తాల్, సెప్టెంబర్ 28 ( నీలగిరి ఎక్స్ ప్రెస్ )**
కాంగ్రెస్ నాయకుడు మొత్యానాయక్ కాంగ్రెస్ పార్టీకి అందించిన సేవలు మరువలేనివని పిసిసి సభ్యుడు శ్రీనివాస్ గౌడ్ అన్నారు. ఆదివారం మొత్యనాయక్ వర్ధంతి వేడుకలు మైసిగండి గ్రామంలోని కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అయన కుటుంబ సభ్యులు మాజీ ఎంపీపీ దేపావత్ కమ్లి , అనిల్, అశ్విని, విజయ్, ఆయన ఘాట్ వద్ద నివాళులర్పించారు. అనంతరం ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో , పిసిసి సభ్యులు శ్రీనివాస్ గౌడ్, మాజీ జెడ్పిటిసి లు, శ్రీనివాసరెడ్డి, అద్దాల రాములు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాటా నరసింహ, భాస్కర్, జోహార్ లాల్ నాయక్, హీరా సింగ్, మోత్య నాయక్, కిషన్, శ్రీను,రవి,హరి, క్రిష్ణ,శివ, తులసీరామ్, అమృ నాయక్, పత్య, రాజారాం,బస్సీ, తదితరులు పాల్గొన్నారు.

# మన్ కీ బాత్ 126వ ఎపిసోడ్ వీక్షించిన గజ్వేల్ బీజేపీ నాయకులు

## - దేశ అభివృద్ధిపై ప్రధాని సందేశం



**గజ్వేల్, సెప్టెంబర్ 28(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
ప్రధాని నరేంద్ర మోదీ ప్రసంగించిన మన్ కీ బాత్ 126వ ఎపిసోడ్‌ను గజ్వేల్ పట్టణంలోని ఆర్ & ఆర్ కాలనీ 196 పోలింగ్ బూత్ వద్ద బీజేపీ నాయకులు సమూహంగా వీక్షించారు. ఈ కార్యక్రమాన్ని బూత్ అధ్యక్షుడు గుప్తా రామకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించగా, ప్రజ్ఞాపూర్ మున్సిపల్ బీజేపీ అధ్యక్షుడు దేవులపల్లి మనోహర్ యాదవ్ పాల్గొన్నాడు. ఈ ఎపిసోడ్‌లో ప్రధాని దేశ అభివృద్ధి, వారసత్వ పరిరక్షణ అంశాలపై ప్రసంగిస్తూ, వాటి ప్రాముఖ్యతను ప్రజలకు వివరించాడు. దేశ చరిత్ర, సంస్కృతి, సామాజిక బాధ్యతలపై ప్రజల్లో అవగాహన పెంచేలా ఆయన సందేశం సాగింది.ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షుడు నత్తి శివకుమార్, గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ ప్రధాన కార్యదర్శి మాడుగురి నరసింహ ముదిరాజ్, బీజేపీ సీనియర్ నాయకులు నాగు ముదిరాజ్, అమీర్ శెట్టి వెంకట్ గుప్తా, దుద్దెడ గణేష్, మాడుగురి కరుణాకర్, కుమారస్వామి, రాజేశ్వరి చారి, తుప్పతి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# భగత్ సింగ్ జయంతి సందర్భంగా ఘన నివాళులు



**హుస్నాబాద్, సెప్టెంబర్ 28 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
షహీద్ భగత్ సింగ్ 118వ జయంతిని పురస్కరించుకుని ఏఐవైఎఫ్ సిద్దిపేట జిల్లా సమితి ఆధ్వర్యంలో హుస్నాబాద్‌లోని అనబేరి సింగిరెడ్డి అమరుల భవన్‌లో ఘనంగా నివాళులర్పించారు. చిత్రపటానికి పూలమాలలు వేసి, ఆయన సేవలను స్మరించుకున్నారు.ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు జాగీర్ సత్యనారాయణ, సహాయ కార్యదర్శి గడిపే మల్లేష్, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు జనగాం రాజ్ కుమార్ మాట్లాడుతూ "భగత్ సింగ్ స్వాతంత్ర్య పోరాటంలో 12 ఏళ్ల వయసులోనే పాల్గొని 23 ఏళ్లకే ప్రాణత్యాగం చేసిన విప్లవ మూర్తి. మతోన్మాద శక్తులను ఓడించడమే ఆయనకు నిజమైన నివాళి" అని పేర్కొన్నారు. కార్యక్రమంలో బిచ్చల శ్రీనివాస్, గణేష్, చరణ్, కుమారస్వామి, ఎల్లయ్య, రవి, సమ్మయ్య, పద్మ, తిరుపతి, వెంకన్న, బాలయ్య తదితరులు పాల్గొన్నారు.



కరీంనగర్‌లోని ప్రకాశం గంజ్‌లో నిత్యం నూతన అలంకరణలతో నిర్వహిస్తున్న రాచర్ల శ్రీదేవి రమేష్ గృహంలో ఏడవ రోజు పత్యేక ఆకర్షణ వస్త్రంతో అమ్మవారికి అలంకరణ.

# రైతులకు అన్యాయం చేస్తే సహించేది లేదు

- కడ్తాల్ లో రైతులకు మద్దతు తెలిపిన బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



**కడ్తాల్, సెప్టెంబర్ 28 (నీలగిరి ఎక్స్ ప్రెస్) :** కుటుంబ సభ్యులు, బంధువుల ఆస్తులు పెంచుకోవడానికి గ్రీన్ ఫీల్డ్, త్రిబుల్ ఆర్ రహదారుల అలైన్ మెంట్ మర్చి పేద రైతుల పొట్టకొడుతున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలని బిఆర్ ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కేటీఆర్ అన్నారు. రంగారెడ్డి జిల్లా కడ్తాల్ మండల కేంద్రంలో హైటెన్షన్ విద్యుత్ టవర్ల అలైన్ మెంట్ మార్చాలని 21రోజులుగా దీక్ష చేస్తున్న రైతులకు ఆదివారం మాజీ మంత్రి కేటీఆర్ సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి కేటీఆర్ మాట్లాడారు. రియల్ వ్యాపారుల లాభాల కోసం గ్రామీణ ప్రాంత రైతుల భూములలో హైటెక్షన్ విద్యుత్ లైన్ వేయడం మానుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బిఆర్ ఎస్ న్యాయ వ్యవస్థ ద్వారా రైతులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్, ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి, ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి, మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్, మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, రాష్ట్ర నాయకురాలు రజిని సాయిచంద్, మాజీ జడ్పిటిసి దశరథ్ నాయక్, రాష్ట్ర సర్పంచుల సంఘము అధ్యక్షుడు లక్ష్మీ నర్సింహారెడ్డి, సింగల్ విండో చైర్మన్ వెంకటేష్, మాజీ సర్పంచులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ ప్రారంభం



**వంగూరు, సెప్టెంబర్ 28(నీలగిరి ఎక్స్ ప్రెస్)** ఉమ్మడి పాలమూరు జిల్లా స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ వంగూరు మండల కేంద్రంలో ఆదివారం ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి అచ్చంపేట అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు క్యామా మల్లయ్య, కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రమేష్ గౌడ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వాలీబాల్ అసోసియేషన్ అధ్యక్షులు జహంగీర్, కమిటీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ టౌన్ ప్రెసిడెంట్ గాఫూర్, నాయకులు జనార్ధన్, మలేష్ యాదవ్, ఖాయమ్ ఖాన్, రమేష్ ముదిరాజ్, యూసఫ్ ఖాన్, రఫీ తదితరులు పాల్గొన్నారు. గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై యువ క్రీడాకారులకు మద్దతు తెలిపారు.

# మైసిగండిలో కొనసాగుతున్న దేవి నవరాత్రి ఉత్సవాలు



**కడ్తాల్, సెప్టెంబర్ 28 ( నీలగిరి ఎక్స్ ప్రెస్ )** కడ్తాల్ మండలం మైసిగండి రామాలయం శివాలయంలోని దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం పీసీసీ సభ్యులు ఆయిళ్ల శ్రీనివాస్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యట నరసింహ, బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు వెంకటరమణారెడ్డి, వెంకటేశ్వర్లు, ఆలయ నిర్వాకులు రామావత్ భాస్కర్ నాయక్, ఆలయ ఈవో స్నేహలత, తదితరులు అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. భక్తులకు మహా చండి అవతారంలో దర్శనం ఇచ్చారు, వారు అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు.

# ఘనంగా భగత్ సింగ్ జయంతి



**కడ్తాల్, సెప్టెంబర్ 28 ( నీలగిరి ఎక్స్ ప్రెస్ )** కడ్తాల్ నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో ఆదివారం భగత్ సింగ్ 118వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. నాయి బ్రాహ్మణ కమ్యూనిటీ హాల్ నందు భగత్ సింగ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. మాజీ సంఘము అధ్యక్షులు అంజయ్య, సంఘం కోశాధికారి మహేందర్, మహేష్, కుమార్, పాల్గొన్నారు.

# మోదీ జన్మదిన వేడుకలలో దివ్యాంగులకు వీల్ చైర్లు పంపిణీ

- జవహర్ నగర్‌లో ఘనంగా సేవా కార్యక్రమం



**జవహర్ నగర్, సెప్టెంబర్ 28(నీలగిరి ఎక్స్ ప్రెస్)** జవహర్ నగర్ ఈస్ట్ బీజేపీ అధ్యక్షులు కర్లపూడి జోగారావు ఆధ్వర్యంలో ఆదివారం అంబేద్కర్ నగర్ చౌరస్తాలో భారత ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని దివ్యాంగులకు వీల్ చైర్లు పంపిణీ చేశారు. మోదీ జన్మదినాన్ని సేవా దినంగా మార్చిన ఈ కార్యక్రమం స్థానికంగా ప్రశంసలు పొందింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ జిల్లా అధ్యక్షులు బుద్ధి శ్రీనివాస్ హాజరై, దివ్యాంగులకు వీల్ చైర్లు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ "వైకల్యం శరీరానికే గానీ మనసుకు కాదు. కేంద్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి దివ్యాంగుల సంక్షేమానికి పెద్దపీట వేసింది" అని పేర్కొన్నారు. దివ్యాంగుల సేవా సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మోనార్ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ "ప్రధాని జన్మదినాన్ని పురస్కరించుకుని మాదివ్యాంగులకు వీల్ చైర్లు అందించడం ఎంతో ఆనందంగా ఉంది. మీ ప్రేమాభిమానాలు ఎప్పుడూ మాపై ఉండాలి" అని అన్నారు. అనంతరం దివ్యాంగులను శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు మహేందర్ యాదవ్, పశ్చిమ శాఖ రాష్ట్ర నాయకులు మైపాల్ రెడ్డి, సీనియర్ నాయకులు చంద్రమౌళి, రంగుల శంకర్, లక్ష్మీనారాయణ, పుణ్యరాజు, సన్నీ, రామ్ నాయక్, జ్ఞానేశ్వర్ గౌడ్, గిరి కత్తుల వెంకన్న, డాక్టర్ యాదగిరి, అనిల్ గుప్తా, విష్ణువర్ధన్ రెడ్డి, మహేందర్ శ్రీధర్, రాజు నేత, కనకరాజు, రాజు నాయక్, దివ్యాంగుల ఉపాధ్యక్షుడు నేతి శ్రీధర్, జవహర్ నగర్ దివ్యాంగుల నాయకులు రమేష్, సమ్మయ్య, నరసింహ, దప్పు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్మీపల్లి గ్రామంలో దగ్ధమైన ఇల్లు పరిశీలించిన బీజేపీ నేతలు



**చిన్నంబావి,సెప్టెంబర్ 28( నీలగిరి ఎక్స్ ప్రెస్):** చిన్నంబావి మండలంలోని లక్ష్మీపల్లి గ్రామంలో షార్ట్ సర్క్యూట్ కారణంగా బీజేపీ మాజీ మండల అధ్యక్షుడు మేకల శేకర్ యాదవ్ బంధువుల ఇల్లు పూర్తిగా దగ్ధమైంది. ఈ విషయం తెలుసుకున్న బీజేపీ జిల్లా అధ్యక్షులు డి. నారాయణ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అయ్యగారి ప్రభాకర్ రెడ్డి, ఓబీసీ మోర్చా రాష్ట్ర ప్రతినిధి బి. శ్రీశైలం, జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దిరాజు తదితరులు ఘటనాస్థలానికి చేరుకొని నష్టాన్ని పరిశీలించారు. నష్టపరిహారం కోసం ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని స్థానిక తాసిల్దార్‌కు సూచించినట్లు నేతలు తెలిపారు. పార్టీ తరఫున బాధిత కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

# రైతులకు శ్రీరామరక్షగా మనీ లెండింగ్ యాక్ట్

- ప్రైవేట్ వడ్డీ వ్యాపారులపై కట్టడి
- రైతు కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి



**హైదరాబాద్, సెప్టెంబర్ 28(నీలగిరి ఎక్స్ ప్రెస్)** రాష్ట్రంలోని చిన్న, సన్నకారు రైతులు వ్యవసాయ పెట్టుబడుల కోసం ప్రైవేట్ వడ్డీ వ్యాపారులను ఆశ్రయించి తీవ్రంగా నష్టపోతున్నారని, వారి ఆర్థిక భద్రత కోసం రాష్ట్ర ప్రభుత్వం మనీ లెండింగ్ యాక్ట్ 1349 ను పకడ్బందీగా అమలు చేయాలని రైతు కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ "అసలు, వడ్డీ కట్టలేక కొంత మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్న ఘటనలు రాష్ట్రంలో నమోదయ్యాయి. ఈ నేపథ్యంలో రెండు నెలల క్రితం ప్రభుత్వానికి ఆధారాలతో లేఖ రాసి, మనీ లెండింగ్ యాక్ట్‌ను కఠినంగా అమలు చేయాలని సూచించాం" అని తెలిపారు. రైతు కమిషన్ సూచన మేరకు రాష్ట్ర ప్రభుత్వం జిల్లా కలెక్టర్లకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేయగా, రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి లోకేష్ కుమార్ ఉత్తర్వులు విడుదల చేశారు. "ఈ ఉత్తర్వులు రైతులకు శ్రీరామరక్షగా నిలుస్తాయి. ఇకపై ప్రైవేట్ వడ్డీ వ్యాపారుల ఆటలు సాగవు" అని కోదండరెడ్డి స్పష్టం చేశారు. ప్రధానంగా కౌలు రైతులు, సన్నకారు రైతులు మోసపోతున్న పరిస్థితిని అరికట్టేందుకు ప్రభుత్వం తీసుకున్న ఈ చర్యలు రైతు సంక్షేమానికి మైలురాయిగా నిలుస్తాయని ఆయన అభిప్రాయపడ్డారు.



కొత్తపల్లిమండలం బావుపేట గ్రామంలో సద్దుల బతుకమ్మ వేడుకలకు హాజరైన మాజీ మంత్రి గంగుల కమలాకర్.

# మదీనా తుల్ మదరసాలో ఖాతేమీ ఖురాన్, ప్రత్యేక దువా కార్యక్రమం

- విద్యార్థులకు శాలువాలతో సత్కారం, అన్నదాన కార్యక్రమం



**ఆమనగల్లు, సెప్టెంబర్ 28(నీలగిరి ఎక్స్ ప్రెస్)** చింతలపల్లి గ్రామ సమీపంలోని జామియా నిజాం మియా మదీనా తుల్ మదరసాలో ఆదివారం ఖాతేమీ ఖురాన్ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముస్లిం సోదరులు పెద్ద సంఖ్యలో హాజరై, మదరసా ఆవరణ ఆధ్యాత్మికతతో నిండిపోయింది. కార్యక్రమాన్ని మదరసా చైర్మన్ ఖామరుద్దిన్ ఆధ్వర్యంలో నిర్వహించగా, ప్రత్యేక ప్రార్థనలు, దువా కార్యక్రమం నిర్వహించారు. అనంతరం మదరసా అధ్యక్షులు జాంగిర్ నేతృత్వంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించి, మదరస విద్యార్థులతో పాటు ముస్లిం సోదరులకు శాలువాలతో ఘనంగా సత్కారం చేశారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు మహమ్మద్ మాసూమ్,జబ్బర్, ఆర్టీసీ జలాల్, నయూమ్, మజీద్ ఖురేషి, బురాన్, రెక్సిన్ జాంగిర్, ఖలీద్, ఇమ్రాన్ షెనివాజ్, ఏసాన్, ఉసామా తదితరులు పాల్గొన్నారు.

# కల్యాణ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో మహా చండీయాగం





**సైనిక్‌పురి, సెప్టెంబర్ 28(నీలగిరి ఎక్స్ ప్రెస్)** : సైనిక్‌పురి వినోభా నగర్‌లోని శ్రీ శ్రీదేవి భూదేవి సమేత కల్యాణ వేంకటేశ్వర స్వామి దేవాలయం మండపంలో వున్నఅమ్మవారు మహా చండీ దేవి అవతారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. ఈ సందర్భంగా దేవస్థాన కమిటీ అద్వర్యంలో మహా చండీయాగం నిర్వహించారు, యజ్ఞాచార్యులు చండీ హెూమం విశిష్టతను మరియు విశేషాలను భక్తులకు వివరించారు. 25 జంటలు యాగ కర్తలుగా మరియు భక్తులు ఈ చండీయాగంలో పాల్గొన్నారు. శ్రీ కంచి కామకోటి పీఠం ఆస్థాన విద్వాంస్ శ్రీ బి వైద్యనాథ్ బృందం సంగీత నాదోపాసన నిర్వహించారు మరియు శివ శక్తి నృత్య అకాడమీ బృందంచే భరత నాట్య నృత్య ప్రదర్శన జరిగింది. ఈ కార్యక్రమలలో కమిటీ సభ్యులు మరియు భక్తులు అధిక సంఖ్యలో పాల్గోని మహా చండీ దేవి అమ్మవారి ఆశీస్సులు పొందారు. ఆ తరువాత ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ జరిగినది.

# విద్యార్థులకు ప్రతిభా పురస్కారాల ప్రదానం

- ఉన్నత లక్ష్యాలను నిర్ణయించుకుని రాజీలేని కృషితో జీవితంలో రాణించాలి
- పద్మశాలి ప్రతిభ పురస్కార్-2025 అవార్డులను విద్యార్థులకు అందజేసిన డాక్టర్ వన్నాల వెంకట రమణ





**వరంగల్, సెప్టెంబర్ 28(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
అవార్డు లు అందుకున్న విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్ణయించుకుని రాజీలేని కృషితో జీవితంలో రాణించాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ వన్నాల వెంకట రమణ అక్షాంక్షించారు.పద్మశాలి ఆఫీషియల్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ (పోపా), ఉమ్మడి వరంగల్ జిల్లా వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పద్మశాలి ప్రతిభ పురస్కార్ -2025 మరియు పద్మశాలి ప్రముఖులకు - రిటైర్డ్ ఉద్యోగులకు ఆత్మీయ సన్మానోత్సవం కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ వన్నాల వెంకట రమణ ముఖ్య అదితిగా పాల్గొని విద్యార్థులకు, పద్మశాలి సోదరులకు అవార్డులను ప్రధానం చేశారు.అనంతరం డాక్టర్ వన్నాల వెంకట రమణ మాట్లాడుతూ మన తెలంగాణాలో పద్మశాలిలు 3శాతం - 25 మంది శాసనసభ్యులు ఉండాల్సిన పరిస్థితి కానీ ఇప్పుడు ఇద్దరు శాసనసభ్యులకె పరిమితం అయ్యామని, ఇది ఎక్కడ లోపం అని మనం లోతుగా విశ్లేషణ చెయ్యాల్సిన పరిస్థితి ఉండన్నారు. ఎందుకు అంటే స్వతంత్రం వచ్చినప్పటి నుండి వివక్ష తో బీసీలు, చేనేత కార్మికులు వెనుకబడే ఉంటున్నారు. మీరు విద్యార్థులుగా ఉన్న మీరు భవిష్యత్తు లో మంచి ఉన్నత స్థాయిలో ఉండాలని,అదేవిధంగా రాజకీయాలలో కూడా రణించి చట్ట సభలలో మన సంఖ్య పెరిగితే తప్ప మనకు న్యాయం అనేది జరగదు కాబట్టి మీరు భావి భారత పౌరులుగా ఎదిగాలన్నారు. ఈ దిశగా అలోచించి మీరు దేశ ప్రగతి కి భాగస్వామ్యం కావాలని మరియు చట్టసభలలో కూడా మనం వచ్చేటట్లు ఇప్పటి నుండి ఆలోచన చేసుకోవాలని డాక్టర్ వన్నాల వెంకట రమణ అన్నారు.ఈ కార్యక్రమం లో జాతీయ అధ్యక్షులు - అఖిల భారత పద్మశాలి సంఘం కందికట్ల స్వామి, పోపా రాష్ట్ర అధ్యక్షులు శ్రీమంతుల శ్రీనివాస్, రాష్ట్ర పద్మశాలి సంఘం ఉపాధ్యక్షులు గుండు ప్రభాకర్ , బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్, పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఈగ వెంకటేశ్వర్లు , వరంగల్ జిల్లా అధ్యక్షులు గుంది కామేశ్వర్ , ప్రతిభ పురస్కార్ కన్వీనర్ గోషికొండ సుధాకర్, కోశాధికారి భైరి శ్యామ్, జిల్లా ప్రధాన కార్యదర్శి పాము శ్రీనివాస్ , డాక్టర్ కూరపాటి రమేష్, డాక్టర్ అంబటి అజయ్,ప్రెస్ క్లబ్ చైర్మన్ గడ్డం కేశవ మూర్తి, పద్మశాలి ఆత్మీయ సోదరులు, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంలోనే గ్రామాల అభివృద్ధి.

- పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు





ఇందిరమ్మ ఇళ్లకు ముగ్గులు పోస్తున్న ఎమ్మెల్యే విజయ రమణారావు

**ఎలిగేడు, సెప్టెంబర్ 28(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
కాంగ్రెస్ ప్రభుత్వంలోనే గ్రామాలు,పేదలకు సంక్షేమ ఫలాలు అందుతాయని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు .మండలంలోని పలు గ్రామాల్లో ఎమ్మెల్యే ఆదివారం పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. దూళికట్ట గ్రామంలో రూ. 29 లక్షల రూపాయలతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు స్థానిక నాయకులతో కలిసి శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు చేసిన అనంతరం రూ. 12 కోట్ల నిధులతో దూళికట్ట నుండి ముప్పిటితోట మీదుగా ర్యాకల్ దేవుపల్లి గ్రామం వరకు నూతన బి.టి డబల్ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసినట్లు ఆయన తెలిపారు. తదుపరి నూతన ఇందిరమ్మ ఇండ్లకు ముగ్గులు పోసి నిర్మాణ పనులు ప్రారంభించి ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ప్రొసీడింగ్ పత్రాలను ఆయన అందజేశారు.అభివృద్ధి మరియు సంక్షేమంపై కాంగ్రెస్ సర్కార్ చిత్తశుద్ధితో ఉంటుందని అన్నారు. ముఖ్యంగా రాష్ట ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గ్రామాల అభివృద్ధిపై దృష్టి సారించి నిధులు మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పెద్దపల్లి నియోజకవర్గంలో గొప్ప స్థాయిలో నిధులు మంజూరు చేపించి గ్రామాలను అనుసంధానం చేస్తూ మండల కేంద్రాలకు అలాగే మండల కేంద్రాలను అనుసంధానం చేస్తూ జిల్లా కేంద్రానికి నూతన రోడ్లను నిర్మాణం చేపట్టడం జరుగుతుందని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తుందని గుర్తు చేశారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించి అభివృద్ధి పథంలో ప్రజలందరూ నడిపించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు దుగ్యాల సంతోష్ రావు, ఉమ్మడి కరీంనగర్ జిల్లా కేడీసీసీ మాజీ డైరెక్టర్ కొక్కిరాల మహేశ్వర్ రావు, మండల పార్టీ అధ్యక్షులు సామా రాజేశ్వర్ రెడ్డి, మాజీ సర్పంచులు ఆర్నపల్లి వెంకటేశ్వరరావు, పరుశరాములు గౌడ్, గొల్లె కావేరి, మండిగ రాజనర్సయ్య, మాజీ ఎంపీటీసీలు, గొల్లె భూమేష్, మారం కొమురయ్య, వివిధ శాఖల అధికారులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి ప్రేమకు ప్రతీక బతుకమ్మ

- హరీష్ రావు
- సిద్దిపేట ప్రజలకు సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపిన మాజీ మంత్రి



**సిద్దిపేట, సెప్టెంబర్ 28(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
తెలంగాణ సాంస్కృతిక వైభవానికి, ఆడపడుచుల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను ప్రజలందరూ ఆనందంగా జరుపుకోవాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు శుభాకాంక్షలు తెలిపారు. సద్దుల బతుకమ్మ సందర్భంగా సిద్ది పేట జిల్లా ప్రజలకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతినిధిగా నిలిచే బతుకమ్మ పండుగను ఎంగిలి పూల అమావాస్య నుంచి తొమ్మిది రోజులపాటు అడబిడ్డలు తీరొక్క పూలతో, తీరొక్క రంగులతో ఘనంగా జరుపుకుంటారని పేర్కొన్నారు. ప్రకృతి దేవతగా పూలతో పూజించే ఈ పండుగ మహిళల ఔన్నత్యానికి, ప్రకృతి ప్రేమకు ప్రతీకగా నిలుస్తుందని వివరించారు.తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ బతుకమ్మ పండుగను అధికారికంగా నిర్వహించి, రాష్ట్ర పండుగగా గుర్తించారని, ప్రతి ఏడాది బతుకమ్మ కానుకగా ఆడపడుచులకు చీరలు పంపిణీ చేసిన విషయాన్ని గుర్తు చేశారు. ఇలాంటి గొప్ప సంస్కృతి తెలంగాణలో ఉండటం గర్వకారణమని, ప్రజలందరూ ఈ పండుగను వేడుకగా, ఆనందోత్సాహంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు.

## మహాచండి దుర్గామాత పూజా కార్యక్రమంలో పాల్గొన్న బూర్గుల నవీన్ కుమార్





**మహేశ్వరం, సెప్టెంబర్ 28(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలోని పెద్దపులి నాగారం గ్రామానికి సమీపంలోని అంబేద్కర్ కాలనీలో మహాచండి దుర్గామాత అమ్మవారి పూజా కార్యక్రమం ఆదివారం భక్తిశ్రద్ధలతో నిర్వహించబడింది. చెవిటి కావేరి రాఘవేందర్, దంపతులు చెవిటి బాలమణి ఆధ్వర్యంలో అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు బూర్గుల నవీన్ కుమార్ పాల్గొని అమ్మవారికి మొక్కులు చెల్లించారు. స్థానికంగా నిర్వహించిన ఈ పూజా కార్యక్రమానికి తోట్ల నరసింహ, గొల్లూరు శ్రీశైలం, తోట్ల శ్రీకాంత్, గాజులపల్లి రాజు, తోట్ల సిద్ధులు, శ్రీహరి, మహేందర్, దార సిద్దు తదితరులు హాజరయ్యారు. అంబేద్కర్ కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి సేవలో నిమగ్నమయ్యారు.

# వ్యక్తి నిర్మాణమే దేశ నిర్మాణానికి పునాది

- ఘనంగా ఆర్ఎస్ఎస్ విజయదశమి ఉత్సవం





**ఆమనగల్లు, సెప్టెంబర్ 28(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
ఆర్ఎస్ఎస్ వందేళ్ల స్థాపన ఉత్సవాల సందర్భంగా స్థానిక శాఖ ఆధ్వర్యంలో విజయదశమి ఉత్సవం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ప్రధాన వక్తగా పాల్గొన్న విభాగ ధర్మజాగరణ ప్రముఖ లక్ష్మీకాంత్ రెడ్డి మాట్లాడుతూ, వ్యక్తి నిర్మాణం ద్వారా దేశ నిర్మాణం చేయడమే ఆర్ఎస్ఎస్ లక్ష్యమని పేర్కొన్నారు. 1925లో ప్రారంభమైన ఆర్ఎస్ఎస్ నేడు దేశవ్యాప్తంగా విస్తృత శాఖలతో, హిందుత్వ జీవన విధానాన్ని ప్రాతినిధ్యం వహిస్తూ, అనేక దేశాల్లో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నదని వివరించారు.హిందుత్వం అనేది విశ్వశాంతికి ఆధారం అని, వివిధ మతాలను సమన్వయపరిచే సనాతన విలువలు ఇందులో నిక్షిప్తంగా ఉన్నాయని తెలిపారు. హిందువుల ఐక్యతకు శాఖలు బలమైన వేదికగా నిలుస్తున్నాయని, దేశాభివృద్ధి కోసం పంచ పరివర్తనుసామాజిక సమరసత, కుటుంబ జీవన విలువలు, స్వాధారిత జీవనం, పర్యావరణ పరిరక్షణ, పౌర విధుల పాటింపుఅవసరమని సూచించారు. జన్మ శతాబ్దిలో భాగంగా ఇంటింటి జనజాగరణ కార్యక్రమాలు చేపట్టనున్నట్లు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా శ్రీకృష్ణ టెంపుల్ చైర్మన్ బిచ్యా నాయక్ పాల్గొన్నారు. సంఘచాలక్ భావండ్ల అంజయ్య, ఖండ కార్యవాహ సుక్క ఆనంద్, స్వయంసేవకులు దొంతు విశ్వనాథం, తిరుపతయ్య, మనోహర్, భాస్కరాచారి, మధు, నరసింహ, గణేష్ తదితరులు పాల్గొన్నారు. గ్రామ పెద్దలు, శ్రీమూర్తులు అధిక సంఖ్యలో హాజరై విజయదశమి ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.



కరీంనగర్‌లోని ప్రకాశం గంజ్‌లో నిత్యం
నూతన అలంకరణలతో నిర్వహిస్తున్న రాచర్ల శ్రీదేవి రమేష్ గృహంలో ఏడవ
రోజు పత్యేక ఆకర్షణ వస్త్రంతో అమ్మవారికి అలంకరణ.

# భగత్ సింగ్ యూత్ ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ



**ఎల్బీనగర్ , సెప్టెంబర్ 28 ( నీలగిరి ఎక్స్ ప్రెస్)**
దేవి శరణ నవరాత్రి ఉత్సవాలో భాగంగా వనస్థలిపురం జైహింద్ కిరాణా మార్గములో భగత్ సింగ్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అమ్మవారికి వనస్థలిపురం డివిజన్ బి అర్ ఎస్ పార్టీ అధ్యక్షులు చింతల రవి కుమార్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం ప్రారంభించారు .ఈ కార్యక్రమంలో భగత్ సింగ్ యూత్ అసోసియేషన్ సభ్యులు, వనస్థలిపురం బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు భక్తులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలి



**కడ్తాల్, సెప్టెంబర్ 28 ( నీలగిరి ఎక్స్ ప్రెస్ )**
కడ్తాల్ మండల పరిధిలోని ది ఎర్త్ సెంటర్ ని లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ ఈస్ట్ ప్రెసిడెంట్ ఎల్.ఎన్ సీత రావు, సెక్రటరీ జివివిఐ నరసింహన్, స్వీడన్ దేశస్తులు జాన్ బుచ్ అండర్సన్ ,డాక్టర్ ఓయికన్ పీటర్, వీరనారి చాకలి ఐలమ్మ కళాశాల లెక్చరర్ డాక్టర్ ప్రియ కుమారి సందర్శించి కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ పర్యావరణ సంస్థ ఫౌండర్ శ్రీ లక్ష్మారెడ్డి అధ్యక్షతన, సాత్విక ఆధ్వర్యంలో శ్రీ రామేశ్వర వీరాంజనేయ స్వామి జ్ఞాన సరస్వతి క్షేత్రంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ ఈస్ట్ సంస్థ సభ్యులు,విజయ లక్ష్మి, లీలా మరియు ఆలయ కమిటీ సభ్యులు రాజు గౌడ్,శేఖర్, రజనీకాంత్, శివ తదితరులు పాల్గొన్నారు.

# అధికారులు ఎక్కడ?.. పట్టించుకునే నాథుడే లేడా?..





- పెద్దపులి నాగారం చౌరస్తాలో.. వాహనదారుల ఇబ్బందులు పట్టించుకోని అధికారులు
- ఒకవైపు దర్గా..మరోవైపు రామ మందిరం.. మధ్యలో నుంచి మురికి కాలువ

**మహేశ్వరం,సెప్టెంబర్ 27(నీలగిరి ఎక్స్ ప్రెస్):** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని పెద్దపులి నాగారం గ్రామంలో.... గత కొన్ని రోజుల నుండి.. బస్ స్టాప్ దగ్గర ఉన్నటువంటి మెయిన్ చివరస్తలో.. గుంతల మయంగా మారిపోయిన రోడ్డు పట్టించుకోని అధికారులు చూసి చూడనట్టుగా గ్రామ పెద్దలు.. వాహనదారులు ఇబ్బందులు పడుతున్న వైన్యం ఒకవైపు దర్గా మరోవైపు రామ మందిరం ఏర్పాటుకు సిద్ధమవుతున్న సందర్భంలోనే మధ్యలో నుండి మురికి కాలువ పెద్ద ఎత్తున రోజు చివరస్త లోకి చేరడం.. వలన అక్కడి నుంచి ఎక్కడికైనా వెళ్లే ప్రయాణికులకు దుర్వాసన పెద్ద ఎత్తున వస్తున్న సందర్భం.. ఈ మార్గం నుండి మహేశ్వరం డిపో కి బస్సులు వెళ్లడం మరియు ఇదే మార్గం నుండి శంషాబాద్ నుండి.. హైదరాబాద్ కి మెన్ రహదారిగా.. ఉన్న రోడ్డు అధికారులు.. ఇక్కడి





నుండే వెళ్లినప్పటికీ కూడా ఎలాంటి చలనం లేకుండా ఏ ఒక్కరూ దృష్టి పెట్టడం లేదని గ్రామస్తులు వాపోతున్నారు దయచేసి ఇకనైనా అధికారులు వెంటనే స్పందించి గ్రామస్తులకు ఈ యొక్క దుర్వాసన నుంచి మరియు రోడ్ మార్గం ఏదైతే ఉందో గుంతలుగా మారిపోయిన రోడ్డుని బాగు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## 45 సంవత్సరాల తర్వాత అలుగు పారడంతో గ్రామస్తులు సంబరాలు



**శంషాబాద్,సెప్టెంబర్ 28(నీలగిరి ఎక్స్ ప్రెస్):** రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాద్ మండల కేంద్రంలోని..చిన్న గోల్కొండ చెరువు నిండుకుండలా మారి.. అలుగు పారడంతో.. గ్రామస్తులలో సందడి మొదలైంది. 45 సంవత్సరాల తర్వాత చెరువు పూర్తిగా నిండి అలుగు పారడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ.. టపాకాసులు పేల్చి స్వీట్లు పంపిణీ చేశారు.. గ్రామస్తులు మాట్లాడుతూ.. ఎప్పుడు లేని విధంగా.. ఎన్ని వర్షాలు వచ్చినా ఈ యొక్క చెరువు ఎప్పుడు కూడా నిండ లేదు అంటూ.. ఇప్పుడు 45 సంవత్సరాల తర్వాత చెరువు నిండుకుండ లాగా మారిపోయి అలుగు పారడం పట్ల సంతోషకరంగా ఉందని గ్రామస్తులు తెలియజేయడం జరిగింది.

## సద్దుల బతుకమ్మ ఏర్పాట్లు పరిశీలించిన ఎస్సై పస్తం శ్రీనివాస్



**వర్ధన్నపేట, సెప్టెంబర్ 28(నీలగిరి ఎక్స్ ప్రెస్)** ఐనవోలు మండలం పంతిని గ్రామంలో నిర్వహించే సద్దుల బతుకమ్మ పండుగ ఏర్పాట్లను ఐనవోలు ఎస్సై పస్తం శ్రీనివాస్ ఆదివారం పరిశీలించారు. మండలంలోని పంతిని గ్రామంలోని నాగుల చెరువు వద్ద మహిళలు బతుకమ్మ ఆడే ప్రాంతాన్ని గ్రామ కాంగ్రెస్ నాయకులు బండి మహేందర్,కారోబార్ శ్యామ్ తో కలిసి ఎస్ఐ శ్రీనివాస్ పరిశీలించారు. బతుకమ్మ ఆడే ప్రాంతాల్లో, నిమజ్జనం చేసే స్థలాలు చదును చేసి, లైటింగ్, ఇతర సౌకర్యాలు కల్పించాలని గ్రామ పంచాయతీ సిబ్బందికి ఎస్సై పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ నాయకులు బండి మహేందర్, సమ్మెట రాజు,గ్రామ కారోబార్ శ్యామ్, సిబ్బంది, తదితరులు ఉన్నారు.

## జయశంకర్ భూపాలపల్లి, మెదక్ డీఎస్సీడిఒ లుగా గ్రూప్ I అధికారులు సుకీర్తి జై భీమ్, సింధు....





**హైదరాబాద్, సెప్టెంబర్ 28(నీలగిరి ఎక్స్ ప్రెస్)** షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి సంస్థ జయశంకర్ భూపాలపల్లి మరియు మెదక్ జిల్లాల డి.ఎస్.సి.డి.ఓ లుగా గ్రూప్ I అభ్యర్థులను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా మెదక్ డీఎస్సీడీఓ గా గ్రూప్ I అధికారిగా సింధు, అదేవిధంగా జయశంకర్ భూపాలపల్లి డిఎస్సిడిఓ గా సుకీర్తి జై భీమ్ నియామక ఉత్తర్వులను అందుకున్నారు. శిల్పారామం సమీపంలోని శిల్పకళా వేదికలో అంగరంగ వైభవంగా జరిగిన కార్యక్రమంలో గ్రూప్ 1 అధికారులుగా సుకీర్తి జై భీమ్, సింధు నియామక పత్రాలను అందుకున్నారు. ఇదిలా ఉండగా సుకీర్తి జై భీమ్ తండ్రి విశ్రాంత పోలీసు అధికారి. పీజీ పూర్తి చేసినప్పటి నుంచి యూపీఎస్సీ లక్ష్యం తో పోటీ పరీక్షలకు కఠోరంగా శిక్షణ తీసుకుంటూ, గ్రూప్ I పరీక్షలలో తొలి ప్రయత్నం లోనే షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారిగా ఉత్తర్వులు అందుకోవడం సుకీర్తి జై భీమ్ పట్టుదల, నిబద్ధత, క్రమశిక్షణ మరియు అంకితభావానికి నిదర్శనం.ఇదిలా ఉండగా తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టిజిపిఎస్సి) ఆధ్వర్యంలో నిర్వహించిన పలు పోటీ పరీక్షల్లో విజయం సాధించిన నెల్లూరి సింధు, తాజాగా గ్రూప్ I ఫలితాల్లోనూ సత్తా చాటి జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అధికారిని గా ఎంపికయ్యారు. ఇదిలా ఉండగా ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం మన్రాజు పల్లి గ్రామానికి చెందిన సింధు తల్లిదండ్రులది వ్యవసాయ కుటుంబం. సింధు ప్రస్తుతం ఖమ్మం నగరపాలక సంస్థలో వార్డు ఆఫీసర్ గా పని చేస్తున్నారు. బీటెక్ పూర్తయిన అనంతరం సాఫ్ట్ వేర్ కొలువులో చేరారు. దాన్ని వదిలేసి పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యారు. గ్రూప్ 3 లోను మెరుగైన ర్యాంకు సాధించారు. ఈ సందర్భంగా మెదక్ డి ఎస్ సి డి ఓ గా నియమితులైన సింధు మాట్లాడుతూ తన తల్లిదండ్రులు రాణి, అప్పారావు భర్త కిరణ్ తేజ సహకారంతోనే గ్రూప్ I సాధించినట్లు వివరించారు.

## కరీంనగర్ పోలీస్ కమిషనరేట్‌లో బతుకమ్మ సంబరాలు ఘనంగా






**కరీంనగర్, సెప్టెంబర్ 28 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** తెలంగాణ సాంప్రదాయానికి ప్రతీక అయిన బతుకమ్మ పండుగను కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ కేంద్రంలోని అస్త్ర కన్వెన్షన్ హాల్‌లో అంగరంగ వైభవంగా నిర్వహించారు. పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం ఐపీఎస్ ఆదేశాల మేరకు మహిళా సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, అడిషనల్ కలెక్టర్లు అశ్విని తానాజీ, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ కుటుంబ సమేతంగా హాజరయ్యారు. మహిళా ఉద్యోగులు సాంప్రదాయ బతుకమ్మలతో పాటలు పాడుతూ ఉత్సాహంగా ఆడిపాడారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ "బతుకమ్మ పండుగ మహిళా గౌరవానికి, సమైక్యతకు ప్రతీక" అని పేర్కొన్నారు.పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం మాట్లాడుతూ "ఇలాంటి ఉత్సవాలు ఉద్యోగుల్లో ఐక్యతను పెంపొందిస్తాయి. తెలంగాణ సంస్కృతికి బతుకమ్మ కిరీటమణి" అని అన్నారు.కార్యక్రమంలో మహిళా పోలీసు సిబ్బంది, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రేబిస్ దినోత్సవం, శరన్నవరాత్రి ఉత్సవాల్లో ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి




**హనుమకొండ, సెప్టెంబర్ 28 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** బాలసముద్ర పెట్ పార్క్‌లో డాగ్స్ బ్రీడర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రపంచ రేబిస్ దినోత్సవ వేడుకల్లో వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, జీడబ్ల్యూఎంసీ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ పాల్గొన్నారు. రేబిస్ వ్యాక్సిన్ కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే మాట్లాడుతూ "పశుప్రేమ, పశు ఆరోగ్యంపై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు అవసరం" అని పేర్కొన్నారు.అంతకుముందు వేయి స్తంభాల దేవాలయ ఆవరణలో శరన్నవరాత్రి సందర్భంగా ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి, సతీమణి నీలిమ రెడ్డి, కుమార్తె అల్లుడు డా. నాయిని శ్రీ గోదా విష్ణు రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. చండీ హెూమం అనంతరం మహా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. కుటుంబ సమేతంగా రుద్రేశ్వర స్వామివారిని దర్శించుకున్నారు.

# అమెరికా టారిఫ్ పెంపు నిర్ణయం భారత్ కు పెద్దగా నష్టం ఉండదు

**అమెరికా మార్కెట్‌లో భారత ఔషధాలే కీలకం**
**డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి**



**హైదరాబాద్, సెప్టెంబర్ 27(నీలగిరి ఎక్స్ ప్రెస్):** అమెరికా ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన దిగుమతులపై టారిఫ్ పెంపు నిర్ణయం ప్రపంచవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తీసుకున్న ఈ చర్యపై పలు దేశాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్న నేపథ్యంలో, భారతదేశం మీద దాని ప్రభావం గురించి ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. అయితే ఈ నిర్ణయం వల్ల భారతదేశానికి పెద్దగా నష్టం కలగదని ప్రముఖ రసాయన శాస్త్రవేత్త, ఎస్ఆర్ఎస్ లాబరేటరీస్ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి స్పష్టం చేశారు. డాక్టర్ రామచంద్రారెడ్డి మాట్లాడుతూ, భారతదేశం నుంచి అమెరికాకు ప్రధానంగా జనరిక్ ఔషధాలే ఎగుమతి అవుతున్నాయి. అమెరికా ఆరోగ్య వ్యవస్థలో ఈ ఔషధాల ప్రాధాన్యత ఎంతో ఎక్కువ. అమెరికా మార్కెట్‌లో ప్రస్తుతం వినియోగంలో ఉన్న జనరిక్ మందులలో సుమారు 90 శాతం మందులు భారతీయ కంపెనీలే తయారుచేస్తున్నాయి. కాబట్టి ఈ ఉత్పత్తులపై టారిఫ్ పెంపు చేసినా, వాటి ధరలు పెరగడం వల్ల చివరికి అమెరికా ప్రజల మీదే భారం పడుతుంది. అందువల్ల అమెరికా ప్రభుత్వం ఇలాంటి నిర్ణయాన్ని అమలు చేయడంలో జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉంటుందని అన్నారు. అంతేకాదు క్యాన్సర్ వంటి దీర్ఘకాలిక ప్రాణాంతక వ్యాధులకు వాడే లైఫ్ సేవింగ్ మందులపై కూడా విపరీతమైన టారిఫ్ విధించడం వలన అమెరికా ప్రజలపై తీవ్ర ఆర్థిక భారం పడుతుందని. ఇది అమెరికా ప్రభుత్వంపై ప్రజల తిరుగుబాటుకు కారణం అవుతుందని కూడా అన్నారు. అదేవిధంగా చైనా నుంచి దిగుమతి అయ్యే కొన్ని క్రిటికల్ రా మెటీరియల్స్ మరియు యాక్టివ్ ఫార్మాస్యూటికల్ ఇంగ్రిడియంట్స్ పై టారిఫ్ పెంపు నిర్ణయం అమల్లోకి వస్తే, అది చైనాకు చెందిన కంపెనీలకు తీవ్రమైన భారం అవుతుంది. ఇది భారతీయ కంపెనీలకు ఒక విధంగా అవకాశాల ద్వారాన్ని తెరిచినట్టవుతుందని అన్నారు. భారత్ లో దేశీయ ఉత్పత్తిని పెంచి, అంతర్జాతీయ మార్కెట్‌లో మరింత శక్తివంతంగా నిలబడే అవకాశం లభిస్తుంది అభిప్రాయపడ్డారు..

భారతదేశం ప్రపంచానికి 'ఫార్మసీ ఆఫ్ ది వరల్డ్'గా పేరుగాంచింది. తక్కువ ధరలో, అధిక నాణ్యతతో ఔషధాలను సరఫరా చేస్తోంది. అమెరికా, యూరప్, ఆఫ్రికా, లాటిన్ అమెరికా దేశాల్లో భారత ఔషధాలకు విస్తృత స్థాయి డిమాండ్ ఉంది. అందువల్ల ఈ విధమైన టారిఫ్ నిర్ణయాలు తాత్కాలికంగా చర్చనీయాంశాలుగా మారినా, దీర్ఘకాలంలో భారత ఫార్మా రంగాన్ని ప్రభావితం చేసే అవకాశం చాలా తక్కువ.. ఇలాంటి పరిస్థితుల్లో భారత ప్రభుత్వం స్థానిక ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచడంపై, రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ లో పెట్టుబడులు పెంచడంపై దృష్టి పెట్టాలి. ఇది భవిష్యత్తులో భారత ఫార్మా పరిశ్రమకు మరింత స్థిరత్వాన్ని, పోటీ శక్తిని అందిస్తుంది" అని తెలిపారు.

అంతర్జాతీయ ఆర్థిక విశ్లేషకులు కూడా ఈ విషయంలో సమాన అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. అమెరికా జనాభా ఆరోగ్య అవసరాలు ప్రధానంగా భారత ఔషధాలపైనే ఆధారపడుతున్నందున, భారత్‌పై తీవ్రంగా టారిఫ్ పెంపు విధించే అవకాశం తక్కువగా ఉందని డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి పేర్కొన్నారు.

# జూబ్లీహిల్స్ నియోజకవర్గం అభ్యర్థులుగా మున్నూరు కాపులకే టికెట్ కేటాయించాలి...

**కాంగ్రెస్,బిజెపి పార్టీలకు మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షులు సర్దార్ పుటం పురుషోత్తం రావు పటేల్, రాష్ట్ర కాపు జేపీసీ అధ్యక్షులు చందు జనార్ధన్ డిమాండ్...**



**జూబ్లీహిల్స్, సెప్టెంబర్ 28(నీలగిరి ఎక్స్ ప్రెస్):** జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఉప ఎన్నికల్లో మున్నూరు కాపు అభ్యర్థులకే టికెట్లను కేటాయించాలని మున్నూరు కాపు సంఘం మరియు రాష్ట్ర కాపు జేఏసీ నేతలు డిమాండ్ చేశారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఆవిర్భావం నుంచి ప్రధాన పార్టీలైన కాంగ్రెస్, బిజెపి, టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులుగా బీసీలకు అవకాశం ఇయ్యలేదని ఇవ్వలేదని, ఈసారైనా బీసీ వర్గాలకు చెందిన మున్నూరు కాపులకు జూబ్లీహిల్స్ నియోజకవర్గ అభ్యర్థులుగా ప్రాతినిధ్యం కల్పించాలని సర్దార్ పటం పురుషోత్తం రావు పటేల్, రాష్ట్ర కాపు జేఏసీ అధ్యక్షులు చందు జనార్ధన్ లు డిమాండ్ చేశారు. ఉమ్మడి రాష్ట్రంలో మున్నూరు కాపులకు ప్రాతినిధ్యం లేకుండా మంత్రివర్గమే లేదని, తెలంగాణ ఆవిర్భావం తర్వాత మొదటిసారి మున్నూరు కాపులు లేకుండా మంత్రివర్గం ఏర్పాటయిందని వారు వాపోయారు. సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో మున్నూరు కాపు సంఘం కాపు సంఘం నేతలు మాట్లాడారు. అది శ్రీనివాస్ కు ప్రభుత్వ వీఫ్ తో సరిపెట్టారన్నారు బీసీ కులగలన లో కూడా మున్నూరు కాపుల సంఖ్యను తగ్గించి చూపించారని, తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం తర్వాత ఎన్నడూ లేనంతగా, మున్నూరు కాపులకు చట్టసభలలో అన్యాయమే జరుగుతుందని పురుషోత్తం రావు పటేల్ అన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గం టికట్ ఇచ్చి అయినా మున్నూరు కాపుల మద్దతు పొందాలని అన్నారు స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను ప్రవేశ పెడుతూ పెట్టిన రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేస్తున్నామని,ఆ రిజర్వేషన్స్ అమలు అయ్యే అట్లుచుడాలని రాష్ట్ర ప్రభుత్వం ను కోరారు జూబ్లీహిల్స్ నియోజకవర్గం లో కూడా మున్నూరు కాపు వర్గాలకు చెందిన బొంతు రామ్మోహన్ కు అభ్యర్థిగా నిలబెట్టాలని వారు కోరారు. మున్నూరు కాపు మరియు కాపులు అధిక సంఖ్యలో ఉన్నారని వరన్నారు దివంగత ఎమ్మెల్యే గోపీచంద్ ఆకస్మిక మృతి పట్ల వారి కుటుంబ సభ్యులకు మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షులు సర్దార్ పుటం పురుషోత్తం రావు పటేల్ మరియు కాపు సంఘం జేఏసీ అధ్యక్షులు చందు జనార్ధన్ తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.పత్రికా విలేకరుల సమావేశములో రాష్ట్ర కార్యదర్శిలు ఇందూరి తిరుపతి పటేల్, కోట్ల వినోద్ పటేల్,ఉప్పు సత్యనారాయణ పటేల్ హైదరాబాద్ నగర కార్యనిర్వహణ అధ్యక్షులు పెరుక రమేష్ పటేల్,రాష్ట్ర మాక్స్ సొసైటీ అధ్యక్షురాలు తెప్ప అరుణా పటేల్, మహిళా విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఇందూరి లత పటేల్, జూబ్లీహిల్స్ నియోజకవర్గం మహిళా అధ్యక్షురాలు చికోటి కవితా పటేల్ తదితరులు పాల్గొన్నారు.

# అచ్చంపేటలో జన గర్జన సభ





- **బీఆర్ఎస్ నేతల హాజరు**
- **ప్రజా విశ్వాసమే పార్టీ బలమని వేదికపై కేటీఆర్ వ్యాఖ్య**

**అచ్చంపేట, సెప్టెంబర్ 28(నీలగిరి ఎక్స్ ప్రెస్)** నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణంలో ఆదివారం జరిగిన జన గర్జన సభకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యేలు, పార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. సభను మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు.సభను విజయవంతంగా నిర్వహించిన కార్యకర్తలకు, నాయకులకు ధన్యవాదాలు తెలుపుతూ జనార్దన్ రెడ్డి మాట్లాడుతూతల్లి లాంటి పార్టీని ద్రోహించిన కొందరు పదవులు అనుభవించి వెళ్లినంత మాత్రాన పార్టీ బలహీనపడదని, బీఆర్ఎస్‌లో కొత్త నాయకులు పుట్టుకొస్తారని పేర్కొన్నారు. ప్రజలు, కార్యకర్తలు పార్టీపై నమ్మకంతో నిలిచినందుకు కృతజ్ఞతలు తెలిపారు.వేదికపై కేటీఆర్ మాట్లాడుతూఅచ్చంపేట ప్రాంతానికి చెందిన వాసిగా చెప్పుకునే ముఖ్యమంత్రి, వంగూరు మండలం కొండారెడ్డి గ్రామానికి చెందినవాడిగా ఉండి కూడా ఈ ప్రాంతానికి ఎలాంటి సంక్షేమ కార్యక్రమాలు చేపట్టలేదని విమర్శించారు. "ఉదయం ఒక మాట, సాయంత్రం మరో మాట మాట్లాడే ముఖ్యమంత్రి ఎన్నికల హామీలను, ఆర్ గ్యారంటీలను అమలు చేయలేదు. మహిళలకు ?2500, వృద్ధులకు 4000 ఇస్తానని చెప్పి రెండేళ్లు గడిచినా నెరవేర్చలేదు. ఎన్నికల ముందు రైతులకు 15,000 ఇస్తానన్న మాటలు మరిచిపోయారు. రైతుబంధు పేరిట ఒక్కొక్క రైతుకు ?50,000 బాకీ పడింది. రేపు ఓటు అడిగితే, ముందు ఇచ్చిన హామీలను గుర్తుచేసి నిలదీయండి" అని పిలుపునిచ్చారు.ఈ సభలో మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి, మంత్రి శ్రీనివాస్ గౌడ్, నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి, కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, ఆర్ఎస్ ప్రవీణ్, వెంకటేశ్వర్లు, రజిని, సాయి, చందు, పోకల మనోహర్, నరసింహ గౌడ్, పర్వతాల అంతటి శివ, మాకం తిరుపతి, కేటి తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

# పాత నేరేడ్మెట్ బస్తీలో రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ విజయదశమి ఉత్సవం





**నేరేడ్‌మెట్, సెప్టెంబర్ 28(నీలగిరి ఎక్స్ ప్రెస్):** రాబోయే విజయదశిమికి రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ 100 సంవత్సరాలు పూర్తి చేసుకోబోతున్న శుభ సందర్భంలో మల్కాజిగిరి భాగ్, నేరేడ్‌మెట్ నగర్, పాత నేరేడ్మెట్ బస్తీ విజయదశమి ఉత్సవం జరిగింది. శ్రీ మారుమాముల వెంకటరమణశర్మ, దర్శనం ధ్యాత్మిక మాసపత్రిక సంపదకులు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు మరియు నేరేడ్మెట్ నగర సంగచాలకులు శ్రీ సిరిప్రగడ రాజేంద్రరావు. మల్కాజిగిరి భాగ్ సహ కార్యవః ఆర్ హరి కృష్ణన్ ఆర్ఎస్ఎస్ స్థాపన, హెడ్గేవార్ జీవిత విశేషాలు మరియు ఆర్.ఎస్.ఎస్ 100 సంవత్సరాల సమాజ సేవల గురించి వివరించారు. ఆర్ఎస్ఎస్ శతాబ్ది లక్ష్మైన -పంచ పరివర్తన్' గురుంచి మాట్లాడారు, పంచ పరివర్తన్ అందరూ ఆచరించినట్లయితే సమాజంలో పరివర్తన జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో స్వయంసేవకులు మరియు బస్తీ ప్రజలు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు



**యాచారం, సెప్టెంబర్ 28 ( నీలగిరి ఎక్స్‌ప్రెస్ )** యాచారం మండల పరిధిలోని నంది వనపర్తి లో జ్ఞానసరస్వతి దేవాలయంలో ఆదివారం దేవి శరన్నవరాత్రి మహోత్సవాల్లో 7వ రోజున మహా చండి అలంకరణలో అమ్మ వారు భక్తులకు దర్శనమిచ్చారు... శ్రీ మహా చండి హోమం నిర్వహించారు . హోమం తర్వాత గత సంవత్సరం విశేష పర్వదినాలలో అనగా గత సంవత్సరం దేవి శరన్నవరాత్రులు, వార్షికోత్సవం మరియు వసంత పంచమి రోజున అలంకరించిన చీరలకు వేలం పాట నిర్వహించారు. ఈ వేలం పాట ద్వారా వచ్చిన డబ్బులతో మాత్రమే వచ్చే సంవత్సరం దేవి శరన్నవరాత్రులు నిర్వహించడం జరుగుతుంది అని ఆలయ ఫౌండర్ సదావెంకట్ తెలిపారు. పూర్ణాహుతి తర్వాత అన్నప్రసాద వితరణ కార్యక్రమము చేశారు.. విద్యాలయాలకు చేరే అమ్మవారి విగ్రహాలు వాయు ప్రతిష్ట పూజల కోసం ఆలయానికి చేరుకున్నాయి. ఈ సందర్భంగా ఆలయ ఫౌండర్ సదావెంకట్ మాట్లాడుతూ... శ్రీమహాచండీ అనుగ్రహం వల్ల విద్య, కీర్తి, సంపదలు లభిస్తాయి. శత్రువులు మిత్రులుగా మారతారు. ఏ కోరికలతో అమ్మవారిని ప్రార్థిస్తారో ఆ కోరికలన్నీ సిద్ధిస్తాయనేది భక్తుల విశ్వాసం అని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఫౌండర్ సదావెంకట్, సమన్వయ మండలి సభ్యులు రాఘవేంద్ర శర్మ, సంగేం గణేష్, ఐలపురం పెద్ద జలంధర్ రెడ్డి, కొంగల్ల విష్ణు వర్ధన్ రెడ్డి,చిన్న జలంధర్, శివ కుమార్, నిఖిల్, సామ సంతోష్, మూడేడ్ల వెంకట్ రెడ్డి మరియు మాతృ మండలి సభ్యులు రుద్రమ్మ, దీపిక రాణి తదితరులు పాల్గొన్నారు.

# ఎక్సైజ్ ఎస్ఐగా ఎంపికై వెల్దండకు గర్వకారణంగా నిలిచిన వికాస్



**వెల్దండ, సెప్టెంబర్ 28 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** వెల్దండ గ్రామానికి చెందిన వికాస్ ఇటీవల విడుదలైన గ్రూప్–2 ఫలితాల్లో ప్రతిభను చాటుతూ ఎక్సైజ్ ఎస్ఐ ఉద్యోగానికి ఎంపికయ్యారు. ప్రస్తుతం వెల్దండ పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న ఆయన, ఉద్యోగ బాధ్యతలతో పాటు సమయాన్ని సద్వినియోగం చేసుకుంటూ గ్రూప్–2 పరీక్షలకు కృషి చేసి ఈ ఘనత సాధించారు.వికాస్ విజయవార్త వెల్దండ గ్రామంలో హర్షాతిరేకాన్ని నింపింది. తోటి ఉద్యోగులు, స్నేహితులు, బంధుమిత్రులు, గ్రామ పెద్దలు, యువత అందరూ ఆయనను అభినందిస్తూ, విజయాన్ని ఘనంగా జరుపుకున్నారు. గ్రామ ప్రజలు వికాస్‌ను అభినందిస్తూ, ఆయన విజయాన్ని తమ స్వంత విజయంగా భావించారు.వికాస్ మాట్లాడుతూ "ఉద్యోగ బాధ్యతల మధ్య సమయం కేటాయించి చదవడం సవాలుగా అనిపించినా, పట్టుదలతో ముందుకు వెళ్లడం వల్లే ఈ ఫలితం సాధ్యమైంది. గ్రామ ప్రజల ఆశీర్వాదం, తోటి ఉద్యోగుల ప్రోత్సాహమే నాకు బలంగా నిలిచాయి" అని తెలిపారు.ఈ సందర్భంగా గ్రామంలో చిన్న స్థాయిలో అభినందన సభ కూడా నిర్వహించబడింది. వికాస్ విజయంతో వెల్దండ గ్రామం మరోసారి రాష్ట్రవ్యాప్తంగా గుర్తింపు పొందింది.

## శ్రీ అమరేశ్వర స్వామికి గువ్వల బాలరాజు ప్రత్యేక పూజలు





**అమ్రాబాద్, సెప్టెంబర్ 28 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
నవరాత్రుల సందర్భంగా అమ్రాబాద్ మండల కేంద్రంలోని శ్రీశ్రీశ్రీ అమరేశ్వర స్వామి దేవాలయంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు, అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు ప్రత్యేక పూజలు నిర్వహించారు. దండోరా కాలనీ, యాదవ కాలనీల్లో అమ్మవారిని శ్రీ లలితా త్రిపురసుందరి దేవి అలంకరణలో దర్శించుకుని, పాడి పంటలు, ఉద్యోగాలు, వ్యాపారాలు ప్రజలకు సుఖశాంతులతో వర్ధిల్లాలని, అపరమశివుని అనుగ్రహం ప్రజలపై ఉండాలని ప్రార్థించారు. ఈ సందర్భంగా బీజేపీ కార్యకర్తలు, నాయకులు బైక్ ర్యాలీ నిర్వహించి, డీజే పాటలతో గువ్వల బాలరాజుకు ఘన స్వాగతం పలికారు. దేవాలయ కమిటీ, మండపాల కమిటీ సభ్యులు ఆయనకు సన్మానం చేసి, పూజా కార్యక్రమాన్ని మరింత శోభాయమానంగా నిర్వహించారు. కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు గంగిశెట్టి నాగరాజు, మంగ్య నాయక్, మండికారి బాలాజీ, సైదులు యాదవ్, శ్రీను నాయక్, గోలి రాజు, బొడ్డుపల్లి శ్రీనివాస్, గండు శ్రీనివాస్ గౌడ్, ఆనంద్ రెడ్డి, రంగినేని రవి, సీతారాల శివచంద్ర గౌడ్, చందులాల్ చౌహన్, నోముల శంకర్ గౌడ్, నోముల చంద్రయ్య గౌడ్, ఎలిజాల చంద్రయ్య, కుందేళ్ళ మహేష్ యాదవ్, పగిడి పాల అనిల్, గద్దె అశోక్, జబ్బు కృష్ణ యాదవ్, టేకులపల్లి మల్లేష్ యాదవ్, నోముల పరమేష్ గౌడ్, రసమొల్ల సాయి, నోముల లక్ష్మీనారాయణ గౌడ్, ఉప్పల పరమేష్, వెలిజాల అభిరామ్, కంచర్ల అజయ్, వడ్నాల మల్లేష్, మొగిలి గణేష్, ఎలిజాల హనుమంతు, నోముల అక్షిత్, మొగిలి మదల్, డీజే రాజు, నోముల నితీష్, నోముల అనిల్, నోముల ఆంజనేయులు, దేవాలయ అధ్యక్షులు, మండపాల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## చికిత విజయం ఆత్మవిశ్వాసానికి నిదర్శనం

-లక్ష రూపాయల చెక్కు అందించిన ఎమ్మెల్సీ మల్కా కొమురయ్య




**ఎలిగేడు, సెప్టెంబర్ 28(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
కెనడాలో జరిగిన వరల్డ్ యూత్ ఆర్చరీ ఛాంపియన్ షిప్ లో భాగంగా అండర్ -21 విభాగంలో ఛాంపియన్ గా నిలిచిన తానిపర్తి చికిత విజయం ఆత్మవిశ్వాసానికి నిదర్శనమని ఎమ్మెల్సీ మల్క కొమురయ్య అన్నారు. ఆదివారం తానిపర్తి చికిత మరియు ఆమె తండ్రి శ్రీనివాసరావు ఎమ్మెల్సీని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ఆర్చరీ పోటీలో చికిత ప్రదర్శించిన ప్రతిభ గురించి అడిగి తెలుసుకోవడం జరిగింది. గోల్డ్ మెడల్ సాధించి మహిళల ఆత్మవిశ్వాసం, కృషి, అంకిత భావాన్ని ప్రపంచ నలుమూలల చాటిందని ఆమెను ప్రశంసించారు. ఈ విజయం ఎంతో మంది మహిళలు ముందుకు వచ్చి క్రీడల్లో రాణించడానికి దోహదపడుతుందని అభినందించాను. ఆటల్లో ఇంకా మెరుగ్గా రాణించి దేశ ఖ్యాతిని పెంచి తెలంగాణ కీర్తిని చాటాలని కోరుతూ లక్ష రూపాయలను ఆర్థిక సాయం అందజేశాను.

## దుర్గామాత సన్నిధిలో కుంకుమ పూజ, అన్నప్రసాద వితరణ



**కరీంనగర్, సెప్టెంబర్ 28 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
కిసాన్ నగర్‌లో విజయీభవ గణేష్ సేన ఆధ్వర్యంలో నెలకొల్పిన దుర్గామాత ఆలయంలో ఆదివారం పూజారి బ్రహ్మశ్రీ ప్రవీణ్ కుమార్ నేతృత్వంలో కుంకుమ పూజ నిర్వహించారు. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ కార్యక్రమం జరిగింది.

## నాంపల్లిలో బోర్ వెల్ భూమి పూజలో బిజెపి నేతలు



**రాజన్న సిరిసిల్ల, సెప్టెంబర్ 28 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
శ్రీ దేవి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నాంపల్లి గ్రామంలోని రేణుక ఎల్లమ్మ దేవాలయం వద్ద బోర్ వెల్ భూమి పూజ కార్యక్రమం జరిగింది. బిజెపి జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఎంపీ బండి సంజయ్ నిధులతో ఈ బోర్ వేయడం జరిగిందని వేములవాడ పట్టణ అధ్యక్షుడు రాపల్లి శ్రీధర్ తెలిపారు. రానున్న మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని, ఎన్నికల అనంతరం అన్ని పార్టీలతో కలిసి పనిచేస్తామని జిల్లా అధ్యక్షుడు గోపి పేర్కొన్నారు. వేములవాడకు మరిన్ని నిధులు రాబట్టేందుకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర, జిల్లా, మండల, పట్టణ, బూత్ స్థాయి నాయకులు, కార్యకర్తలు, గౌడ సంఘం సభ్యులు, నాంపల్లి వార్డు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## భగత్ సింగ్ స్ఫూర్తితో యువత ముందుకు రావాలి

• సర్దార్ రవీందర్ సింగ్



**కరీంనగర్, సెప్టెంబర్ 28 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
భగత్ సింగ్ జయంతి సందర్భంగా కరీంనగర్ భగత్ నగర్‌లో విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించిన మాజీ మేయర్ సర్దార్ రవీందర్ సింగ్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "భగత్ సింగ్ బ్రిటీష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించిన యువ విప్లవకారుడు. 'నన్ను చంపగలరు కానీ నా ఆలోచనలను చంపలేరు' అంటూ ఆంగ్లేయుల గుండెల్లో భయాన్ని పుట్టించిన స్ఫూర్తి ప్రదాత" అని కొనియాడారు. నేటి యువత భగత్ సింగ్ ఆదర్శాలను అనుసరించి దేశాభివృద్ధికి కృషి చేయాలన్నారు. డ్రగ్స్, మద్యం మత్తులో మునిగిపోవద్దని, దేశ భవిష్యత్తు యువత భుజస్కంధాలపై ఉందని పేర్కొన్నారు.

## భగత్ సింగ్ స్ఫూర్తితో యువత రాజకీయాల్లోకి రావాలి: డివైఎఫ్ఐ




**కరీంనగర్, సెప్టెంబర్ 28 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
భగత్ సింగ్ 118వ జయంతి సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా కార్యాలయంలో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి జి తిరుపతి మాట్లాడుతూ "విద్య, ఉపాధి, ఉద్యోగాల కోసం యువత పోరాటాలు చేయాలి. మతోన్మాద రాజకీయాలను వ్యతిరేకిస్తూ భగత్ సింగ్ స్ఫూర్తితో స్వచ్ఛమైన రాజకీయాల్లోకి రావాలి" అని పిలుపునిచ్చారు. సినిమాలు, బెట్టింగ్ యాప్లు, మాదక ద్రవ్యాల ప్రభావంతో యువత పెడదారి పడుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల హామీల కోసం యువత సంఘటితంగా పోరాడాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు జి లక్పతి నాయక్, సహాయ కార్యదర్శి రాజు, నాయకులు నవీన్, రవీందర్, మహేష్, అభిలాష్, రాజేందర్, అభిమన్యు, నూతన్ తదితరులు పాల్గొన్నారు.

## టవర్ సర్కిల్ దుర్గామాత వద్ద అన్నదానం




**కరీంనగర్, సెప్టెంబర్ 28 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
దుర్గామాత ఉత్సవాల్లో భాగంగా టవర్ సర్కిల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మధ్యాహ్నం అన్నదానం నిర్వహించారు. దాదాపు 3000 మందికి అన్నప్రసాదం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ రవీందర్ సింగ్, ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షుడు కన్న కృష్ణ, ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు దేవి శెట్టి రమేష్, సభ్యులు మనోజ్, వెంకన్న, సాయి కృష్ణ, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించిన సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు



**కమాన్‌పూర్, సెప్టెంబర్ 28 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ చారిత్రక నిర్ణయం తీసుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ఎన్నికల మ్యానిఫెస్టో ప్రకారం బీసీలకు రాజకీయ అవకాశాలు విస్తరించేందుకు కృషి చేసిన మంత్రి శ్రీధర్ బాబుకి రామగిరి మాజీ ఎంపీపీ అరెల్లి దేవక్కకొమురయ్య గౌడ్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "జనాభాలో ఉన్న శాతానికి అనుగుణంగా రాజకీయ ప్రాతినిధ్యం కల్పించాలన్న శ్రీ రాహుల్ గాంధీ ఆశయాలకు అనుగుణంగా, ఇందిరమ్మ ప్రభుత్వం ఎంతో ధైర్యంగా తీసుకున్న ఈ నిర్ణయం బీసీ వర్గాల ప్రజలకు రాజకీయంగా మెరుగైన అవకాశాలు కల్పించనుంది" అని పేర్కొన్నారు. బీసీల రాజకీయ ప్రాతినిధ్యాన్ని కాలరాసే ప్రయత్నాలు ఎవరు చేయకూడదని ఆయన హితవు పలికారు. ఈ రిజర్వేషన్ ద్వారా బీసీ వర్గాల అభివృద్ధికి కొత్త దిశలు తెరుచుకుంటాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

## సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపిన వొడితల ప్రణవ్



**హుజురాబాద్, సెప్టెంబర్ 28 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
బతుకమ్మ పండుగ సందర్భంగా నియోజకవర్గ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు హుజురాబాద్ కాంగ్రెస్ ఇంచార్జి వొడితల ప్రణవ్. "పూలను, ప్రకృతిని దైవంగా భావించే గొప్ప పండుగ బతుకమ్మ. ఇది మానవ జీవన విధానానికి నిదర్శనం" అని పేర్కొన్నారు. తెలంగాణ సంస్కృతికి ప్రతీకగా ప్రతి ఇంట్లో ఆనందంగా జరుపుకునే ఈ పండుగ ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలని ఆకాంక్షించారు.

## మాతృభూమి సేవకోసమే ఆర్ఎస్ఎస్

• గీకూరి శ్రీనివాస్




**కరీంనగర్, సెప్టెంబర్ 28 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
ఆర్ఎస్ఎస్ మాతృభూమి సేవకోసమే వందేళ్లుగా నిరంతరం పనిచేస్తోందని జిల్లా ప్రచార ప్రముఖ్ గీకూరి శ్రీనివాస్ జి తెలిపారు. తిమ్మాపూర్ ఖండ విజయదశమి ఉత్సవంలో ముఖ్య వక్తగా పాల్గొన్న ఆయన, సంఘం 100 సంవత్సరాలు పూర్తి చేసుకోబోతున్నదని పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా కోట్లాది స్వయంసేవకులు సమాజ సేవలో నిమగ్నమై ఉన్నారని, పంచ పరివర్తన్ కార్యక్రమాలు విజయవంతంగా కొనసాగుతున్నాయని తెలిపారు. కార్యక్రమంలో ఆయుధ పూజ నిర్వహించి, "షమీ్మ బంగారం" అందించారు. ఖండ కార్యవహా ఆవుల కుమార్, శరీరక్ ప్రముఖ్ కొయ్యడ రవిచంద్ర, వ్యవస్థ ప్రముఖ్ కొంటు సంపత్, సేవా ప్రముఖ్ గాజుల అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## మన్ కీ బాత్ కార్యక్రమం వీక్షించిన బీజేపీ నేతలు



**జగిత్యాల, సెప్టెంబర్ 28 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
బీజేపీ పట్టణ శాఖ అధ్యక్షుడు కొక్కు గంగాధర్ ఆధ్వర్యంలో మన్ కీ బాత్ కార్యక్రమాన్ని జగిత్యాల పట్టణంలో నిర్వహించారు. ప్రధాని నరేంద్ర మోడీ ప్రసంగాన్ని కార్యకర్తలు, నాయకులు శ్రద్ధగా వీక్షించారు.
ఈ కార్యక్రమంలో బీజేపీ ప్రధాన కార్యదర్శి ఆముదరాజు, ఇతర పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# తెలంగాణ సాహిత్యానికి అద్దం 'బతుకమ్మ పాటల పల్లకి'



**కరీంనగర్, సెప్టెంబర్ 28 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
తెలంగాణ భాషా నేపథ్యంతో రూపొందిన ఏ సాహిత్య ప్రక్రియ అయినా ప్రజల గుండెల్లో నిలిచిపోతుందని జిల్లా సంక్షేమ అధికారి శ్రీమతి సరస్వతి అన్నారు. జాతీయ సాహిత్య పరిషత్ ఆధ్వర్యంలో ఆదివారం భగవతి పాఠశాలలో జరిగిన అనంతోజు పద్మశ్రీ రచించిన బతుకమ్మ పాటల పల్లకి గ్రంథావిష్కరణ సభలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. తెలంగాణ జీవన వికాసానికి అద్దం పట్టే జానపద పాటల సమాహారంగా ఈ గ్రంథం నిలుస్తుందని ఆమె పేర్కొన్నారు. గ్రంథాన్ని ఆవిష్కరించిన డా. గంద్ర లక్ష్మణరావు మాట్లాడుతూ "బతుకమ్మపై ఎన్నో పాటలు ఉన్నా, పద్మశ్రీ రచనలు ప్రత్యేకంగా ఆకట్టుకుంటున్నాయి" అని ప్రశంసించారు. కార్యక్రమంలో గాజుల రవీందర్, బి. రమణారావు, కొత్త అనిల్ కుమార్, అనంతా చార్య, చంద్రమోహన్ బాబు, స్తంభంకాడి గంగాధర్, ముత్తినేని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# వ్యక్తి నిర్మాణమే దేశ నిర్మాణం

• ఆర్ఎస్ఎస్ జిల్లా సంఘచాలక్



**కరీంనగర్, సెప్టెంబర్ 28 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
వ్యక్తి నిర్మాణం ద్వారా దేశ నిర్మాణం చేయడమే ఆర్ఎస్ఎస్ లక్ష్యమని జిల్లా సంఘచాలక్ నిరంజనాచారి పేర్కొన్నారు. మంకమ్మతోట శాఖ ఆధ్వర్యంలో స్థానిక సాయి మానేర్ స్కూల్‌లో నిర్వహించిన విజయదశమి ఉత్సవంలో ఆయన ప్రధాన వక్తగా పాల్గొన్నారు. ఆర్ఎస్ఎస్ 1925లో ప్రారంభమై దేశవ్యాప్తంగా విస్తరించిందని, హిందుత్వం జీవన విధానమని, విశ్వశాంతికి ఆధారమని వివరించారు. విదేశీ శక్తులు దేశ ఐక్యతకు అడ్డంకులు సృష్టిస్తున్నాయని, పంచ పరివర్తన ద్వారా సమాజ అభివృద్ధి సాధ్యమని తెలిపారు. సామాజిక సమరసత, కుటుంబ విలువలు, స్వాధారిత జీవనం, పర్యావరణ పరిరక్షణ, పౌర విధులు ప్రతి కుటుంబంలో పాటించాలన్నారు. జన్మ శతాబ్దిలో భాగంగా ఇంటింటి జనజాగరణ చేపట్టనున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో ఎరుకల రమేష్, పురప్రముఖులు, స్వయంసేవకులు పాల్గొన్నారు.

# పెద్దపల్లి యూట్యూబర్స్ అసోసియేషన్‌కు నూతన బాడీ



**కమాన్‌పూర్, సెప్టెంబర్ 28 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
గోదావరిఖనిలోని రెయిన్బో స్కూల్‌లో జరిగిన సమావేశంలో పెద్దపల్లి జిల్లా యూట్యూబర్స్ కళాకారులు నూతన బాడీని ఎన్నుకున్నారు. ఎస్మ మా షార్ట్ మూవీ ఆర్టిస్ట్ అసోసియేషన్ పేరుతో ఏర్పడిన ఈ సంఘానికి అధ్యక్షుడిగా రాపల్లి కుమార్ పటేల్, ప్రధాన కార్యదర్శిగా సాదుల శ్రీనివాస్, కోశాధికారిగా కలవైన శ్రీకాంత్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. జిల్లా వ్యాప్తంగా కళాకారులు మద్దతు తెలుపగా, సంఘాన్ని పటిష్టంగా ముందుకు నడిపిస్తామని కుమార్ పటేల్ తెలిపారు. కార్యక్రమంలో రెయిన్బో స్కూల్ అధినేత అమరేందర్, దయానంద్ గాంధీ, దామర శంకర్, ఉపేందర్, మేజిక్ రాజా తదితరులు పాల్గొన్నారు.

# భగత్ సింగ్ జయంతి సందర్భంగా ఘన నివాళులు



**కరీంనగర్, సెప్టెంబర్ 28 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
భారతీయ జనతా పార్టీ కరీంనగర్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఆదివారం భగత్ సింగ్ 118వ జయంతిని పురస్కరించుకుని భగత్ నగర్ చౌరస్తాలోని విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి, స్థానిక శ్రేణులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గంగాడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ "భగత్ సింగ్ దేశభక్తికి, త్యాగానికి ప్రతీక. 23 ఏళ్ల వయసులో బ్రిటిష్ అధికారులకు వ్యతిరేకంగా పోరాడి ఉరి తీయబడ్డా, ఆయన ఆశయాలు చంపలేకపోయారు. 'ఇంక్విలాబ్ జిందాబాద్' నినాదంతో యువతలో జాగృతి కలిగించిన విప్లవ యోధుడు" అని కొనియాడారు. కార్యక్రమంలో మాజీ మేయర్ సునీల్ రావు, నాంపల్లి శ్రీనివాస్, అడిచర్ల రాజు, గుంజేటి శివ, గాయత్రీ దేవి తదితరులు పాల్గొన్నారు.

# ఆడపిల్లల్ని బ్రతకనిద్దాం, మనువాదాన్ని వ్యతిరేకిద్దాం: ఐద్వా



**కరీంనగర్, సెప్టెంబర్ 28 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
బతుకమ్మ సందర్భంగా ముకుందలాల్ మిశ్రా భవన్‌లో ఐద్వా ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కోనేటి నాగమణి మాట్లాడుతూ "ఆడపిల్లల పుట్టుక నుంచే వివక్ష, అబార్షన్లు, హత్యలు, అత్యాచారాలు పెరిగిపోతున్నాయి. మనువాద సంస్కృతి మూలంగా మహిళలు అణచివేతకు గురవుతున్నారు" అని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళల రక్షణలో విఫలమయ్యాయని, 6 గ్యారంటీలు అమలు చేయకపోవడం సిగ్గుచేటు అని విమర్శించారు. బతుకమ్మ కానుకగా ప్రతి అర్హ మహిళకు చీరలతోపాటు ఎన్నికల హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎడ్ల రజిత, పాంద్రాళ్ల దేవేంద్ర, ఉప్పునూటి లక్ష్మి, యమునా, స్వప్న, నందిని, రాజా వర్ధిని తదితరులు పాల్గొన్నారు.

# మన్ కీ బాత్ కార్యక్రమం వీక్షించిన బీజేపీ నేతలు





**కరీంనగర్, సెప్టెంబర్ 28 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
ప్రధాని నరేంద్ర మోడీ నిర్వహించిన 127వ మన్ కీ బాత్ కార్యక్రమాన్ని కరీంనగర్ పట్టణంలోని 59వ డివిజన్‌లో బీజేపీ నేతలు, కార్యకర్తలు రేడియో ద్వారా ప్రజలకు వినిపించారు. ఈ కార్యక్రమాన్ని బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు రేడెడ్డి శ్రీనివాస్ (బాలు) నిర్వహించగా, పబ్బల ఆంజనేయులు, ఓల్లం సంజీవ్ కుమార్, కర్రే రాజమల్లు, పెద్దల సాయి, రాఖీ, మధు, పరకాల ఆంజనేయులు పాల్గొన్నారు. పశ్చిమ జోన్ 362వ బూత్ కేంద్రంలో 126వ ఎపిసోడ్‌ను జాడి బాల్ రెడ్డి, నరహరి లక్ష్మారెడ్డి, మధు, పరశురాములు, శ్రీలత, రమేష్ చంద్ర, రాకేష్, వేణు, తిరుమలరెడ్డి, మాధవరెడ్డి తదితరులు వీక్షించారు. అనంతరం భగత్ సింగ్ 128వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. "ఎంక్యూలాబ్ జిందాబాద్" అంటూ ధైర్యంగా ఉరిశిక్షను స్వీకరించిన భగత్ సింగ్ దేశ యువతకు స్ఫూర్తి అని నేతలు కొనియాడారు.

# సద్దుల బతుకమ్మకు పకడ్బందీ ఏర్పాట్లు

• ఎమ్మెల్యే విజయరమణ రావు



**పెద్దపల్లి, సెప్టెంబర్ 28 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
పెద్దపల్లి పట్టణంలోని ఎల్లమ్మ గుండమ్మ చెరువు వద్ద సోమవారం జరగనున్న సద్దుల బతుకమ్మ ఉత్సవాలను దృష్టిలో పెట్టుకొని తగు ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు. బతుకమ్మ ఆడే ప్రాంతాల్లో స్థలాలు చదును చేయడం, లైటింగ్, పారిశుధ్య సౌకర్యాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. మహిళలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా శాంతియుత వాతావరణంలో పండుగ జరగాలన్నారు. తెలంగాణ సంస్కృతి పరిరక్షణలో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుంటుందని, బతుకమ్మ-దసరా ఉత్సవాలు ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకటేష్, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఈర్ల స్వరూప, మాజీ కౌన్సిలర్లు, అధికారులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ మేయర్ సునీల్ రావు జన్మదిన వేడుకలు



**కరీంనగర్, సెప్టెంబర్ 28 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు జన్మదినాన్ని పురస్కరించుకుని కరీంనగర్‌లో పలు ప్రాంతాల్లో ప్రత్యేక పూజలు, కేక్ కటింగ్ కార్యక్రమాలు నిర్వహించారు.
హరిహర క్షేత్రం శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారిని దర్శించుకున్నారు. భగత్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో, గీతా భవన్ చౌక్‌లో, ఎలిప్యాడ్ గ్రౌండ్ వద్ద ఆంజనేయ స్వామి ఆలయంలో పూజలు నిర్వహించి, క్యాంప్ కార్యాలయంలో కేక్ కటింగ్ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ మాజీ మేయర్ సునీల్ రావును శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# బతుకమ్మ చీరల పంపిణీపై బీఆర్ఎస్ నిరసన



**కరీంనగర్, సెప్టెంబర్ 28 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
బతుకమ్మ పండుగ సందర్భంగా మహిళలకు చీరలు పంపిణీ చేయకపోవడాన్ని నిరసిస్తూ బీఆర్ఎస్ పార్టీ నగరశాఖ ఆధ్వర్యంలో తెలంగాణ చౌక్‌లో వినూత్న ధర్నా నిర్వహించారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై నినాదాలు చేస్తూ, బతుకమ్మ పాటలు పాడుతూ మహిళలు కెసిఆర్ హయాంలో పంపిణీ చేసిన చీరలు ధరించి నిరసన తెలిపారు. నగర అధ్యక్షుడు చల్ల హరిశంకర్ మాట్లాడుతూ "రేవంత్ రెడ్డి ప్రభుత్వం మహిళలు, రైతులను మోసం చేసింది. బతుకమ్మ చీరలతో పాటు, పథకాలు అమలు చేయడంలో విఫలమైంది. కాంగ్రెస్ నేతలు బేషరతుగా క్షమాపణ చెప్పాలి" అని అన్నారు. కార్యక్రమంలో అనిల్ కుమార్ గౌడ్, గంది మహేష్, మాధవి, ఎడ్ల సరిత, గుగ్గిల్ల జయశ్రీ, నక్క పద్మ, నందెల్లి రమాదేవి, మర్రి భావన, తాటి ప్రభావతి, మీర్ షౌకత్ అలీ, నవాజ్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధిస్తుంది

నరేందర్ రెడ్డి



**కరీంనగర్, సెప్టెంబర్ 28 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ "ప్రతి ఇంటికి మేలు జరిగేలా సంక్షేమ పథకాలు అమలవుతున్నాయి. బిఆర్ఎస్ నియంతృత్వానికి, మతతత్వ బిజెపికి వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ పటిష్టంగా పోరాడుతోంది" అని పేర్కొన్నారు. బతుకమ్మ చీరల పంపిణీపై బిఆర్ఎస్ ధర్నా చేయడం సిగ్గుచేటు అని వ్యాఖ్యానించారు. గత ప్రభుత్వంలో పెండింగ్ పనులను మంత్రుల సహకారంతో పూర్తి చేస్తామని, సుడా పరిధిలో పలు అభివృద్ధి పనులు చేపట్టామని తెలిపారు. కార్యక్రమంలో ఎండి తాజ్, గుండాటి శ్రీనివాస్ రెడ్డి, జిడి రమేష్, దండి రవీందర్, అనిల్ కుమార్, కుర్ర పోచయ్య, షభానా మహమ్మద్, ముల్కల కవిత, ఊరడి లత, అస్తపురం తిరుమల, తోట అంజన్న, లింగమూర్తి, బషీర్, జ్యోతి రెడ్డి, రాజ్‌కుమార్, వెంకట్ రెడ్డి, పర్వతం మల్లేశం, ఆంజనేయులు, ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.

# పంట సాగుకు యూరియా సమృద్ధిగా అందుబాటులో ఉంది: కలెక్టర్ దీపక్



**మంచిర్యాల, సెప్టెంబర్ 28 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
జిల్లాలో పంట సాగుకు అవసరమైన యూరియా సమృద్ధిగా అందుబాటులో ఉందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. ఆదివారం చెన్నూరు మండలం సుద్దాల గ్రామంలోని ప్రధానమంత్రి కిసాన్ సమృద్ధి కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించి యూరియా నిల్వలు, రిజిస్టర్లు పరిశీలించారు. రైతులు అవసరానికి మించి యూరియా తీసుకోకూడదని, సమయానుసారంగా వినియోగించుకోవాలని సూచించారు. యూరియా దుర్వినియోగాన్ని అడ్డుకునేందుకు పటిష్ట చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అంతకుముందు చెన్నూరు మండల కేంద్రంలోని బాలాజీ ఫంక్షన్ హాల్‌లో పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. నామినేషన్ల స్వీకరణ నుంచి ఫలితాల ప్రకటన వరకు ప్రతి దశలో అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. హాజరుకాని అధికారులకు షోకాజ్ నోటీసులు జారీ చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావు, సర్వే ల్యాండ్ ఎ.డి. శ్రీనివాస్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# బిజినెస్

## పేమెంట్ చేస్తే గోల్డ్ కాయిన్స్! స్కీమ్ అదిరిందిగా! మీరు ట్రై చేయండి!




పండుగ సీజన్ లో కంపెనీలు కొత్తకొత్త ఆఫర్లు ప్రకటిస్తుంటాయి. ఇందులో భాగంగానే డిజిటల్ పేమెంట్స్ యాప్ పేటీయం ఒక అదిరిపోయే ఆఫర్ ప్రకటించింది. అదే గోల్డ్ రివార్డ్స్ స్కీమ్. పేటీయం నుంచి డిజిటల్ పేమెంట్స్, కార్డు పేమెంట్స్.. ఇలా ఎలాంటి ట్రాన్సాక్షన్ చేసినా.. వారు గోల్డ్ కాయిన్ రివార్డ్స్ పొందేలా ఓ కొత్త ఆఫర్ ను తీసుకొచ్చింది. ఇదెలా ఉంటుందంటే..

గోల్డ్ రివార్డ్స్..

పేటీయం యూజర్లు.. పేటీయం ద్వారా చేసే ప్రతీ ఆన్ లైన్ ట్రాన్సాక్షన్ పై డిజిటల్ గోల్డ్ కాయిన్స్ పేరిట రివార్డ్స్ పొందొచ్చు. వీటిని తర్వాత బంగారంపై పెట్టుబడిగా మార్చుకోవచ్చు. సాధారణంగా రివార్డ్స్ అనేవి క్యాష్‌బ్యాక్ లేదా కూపన్స్ రూపంలో ఉంటాయి. అయితే పేటీయం దీనికి భిన్నంగా గోల్డ్ కాయిన్ రివార్డ్స్ ను తీసుకొచ్చింది. ప్రతి 100 గోల్డ్ కాయిన్స్ కు.. ఒక రూపాయి విలువైన 24 క్యారెట్ డిజిటల్ గోల్డ్ ను సొంతం చేసుకునేలా ఈ స్కీమ్ ను రూపొందించింది.

ప్రతీ ట్రాన్సాక్షన్‌పై..

పేటీయం యూజర్లు పేటీయం యాప్ వాడి యూపీఐ పేమెంట్ చేసినా.. ఆన్‌లైన్ షాపింగ్ పేమెంట్ కు పేటీయం వాడినా.. అలాగే క్యాష్ ట్రాన్స్‌ఫర్, రీఛార్జ్, బిల్ పేమెంట్స్, డెబిట్ కార్డ్స్, క్రెడిట్ కార్డ్స్, నెట్ బ్యాంకింగ్.. ఇలా అన్నింటిపై ట్రాన్సాక్షన్ విలువలో ఒక శాతం.. బంగారు నాణెంగా మారుతుంది. అలా 100 బంగారు నాణేల్ని సంపాదిస్తే.. అది ఒక రూపాయికి విలువైన 24 క్యారెట్ ప్యూర్ పేటీఎం డిజిటల్ గోల్డ్ కు సమానం అవుతుంది. అయితే ఇది చాలా తక్కువ మొత్తమే అయినా.. మీరు పొందే క్యాష్ బ్యాక్ మీకు నేరుగా కాకుండా పెట్టుబడిగా మారుతుంది. ఇదే ఈ స్కీమ్ లో ఉన్న ప్రత్యేకత.

## స్థిరంగా బంగారం ధరలు.. ఈ రోజు బంగారం, వెండి ధరలు ఎలా ఉన్నాయంటే..

బంగారం ధర రోజూ పెరుగుతూ సరికొత్త రికార్డులను నమోదు చేస్తోంది. భౌగోళిక రాజకీయ అనిశ్చితుల నేపథ్యంలో పెట్టుబడిదారులు సురక్షిత ఆస్తుల వైపు మొగ్గు చూపుతుండడంతో బంగారానికి డిమాండ్ పెరుగుతోంది . డాలర్‌తో పోల్చుకుంటే రూపాయి క్షీణిస్తుండడం కూడా బంగారం పెరుగుదలకు కారణంగా కనిపిస్తోంది. ఈ నేపథ్యంలో ఈ రోజు (సెప్టెంబర్ 28న) 24 క్యారెట్ల పది గ్రాముల బంగారం ధర 1, 15, 480కి చేరింది. 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. రూ. 1, 05, 850కి చేరింది ఢిల్లీలో 24 క్యారెట్ల పసిడి రేటు 10 గ్రాములకు రూ. 1, 15, 630కి చేరుకోగా, 22 క్యారెట్ల గోల్డ్ ధర 10 గ్రాములకు రూ. 1, 06, 000కి చేరుకుంది. ఇక హైదరాబాద్, విజయవాడలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 1, 15, 480కి చేరుకోగా, 22 క్యారెట్ల 10 గ్రాముల గోల్డ్ రేటు రూ. 1, 05, 850కి చేరింది వెండి ధరలు నిన్నటితో పోల్చుకుంటే స్థిరంగా కొనసాగుతున్నాయి. ఈ క్రమంలో దేశంలోని ప్రధాన నగరాల్లో ఉన్న బంగారం, వెండి రేట్లను ఇప్పుడు తెలుసుకుందాం (




దేశంలోని ప్రధాన నగరాల్లో బంగారం రేట్లు (10 గ్రాములకు) (24 క్యారెట్, 22 క్యారెట్)

హైదరాబాద్‌లో రూ. 1, 15, 480, రూ. 1, 05, 850

విజయవాడలో రూ. 1, 15, 480, రూ. 1, 05, 850

ఢిల్లీలో రూ. 1, 15, 630, రూ. 1, 06, 000

ముంబైలో రూ. 1, 15, 480, రూ. 1, 05, 850

వడోదరలో రూ. 1, 15, 530, రూ. 1, 05, 900

కోల్‌కతాలో రూ. 1, 15, 480, రూ. 1, 05, 850

చెన్నైలో రూ. 1, 15, 480, రూ. 1, 05, 850

బెంగళూరులో రూ. 1, 15, 480, రూ. 1, 05, 850

కేరళలో రూ. 1, 15, 480, రూ. 1, 05, 850

పుణెలో రూ. 1, 15, 480, రూ. 1, 05, 850

ప్రధాన నగరాల్లో వెండి ధరలు (కేజీకి)

హైదరాబాద్‌లో రూ. 1, 59, 000

విజయవాడలో రూ. 1, 59, 000

ఢిల్లీలో రూ. 1, 49, 000

చెన్నైలో రూ. 1, 59, 000

కోల్‌కతాలో రూ. 1, 49, 000

కేరళలో రూ. 1, 59, 000

ముంబైలో రూ. 1, 49, 000

బెంగళూరులో రూ. 1, 49, 000

వడోదరలో రూ. 1, 49, 000

అహ్మదాబాద్‌లో రూ. 1, 49, 000

## అతిపెద్ద డిస్కౌంట్.. టాటా కార్లపై రూ. 2 లక్షల వరకు తగ్గింపు!

దేశంలో కొత్త GST 2.0 రేట్లను ప్రవేశపెట్టడంతో ఆటోమొబైల్ మార్కెట్ పునరుజ్జీవనాన్ని చూసింది. GST రేట్లు, పండుగ సీజన్ ఆఫర్ల తగ్గింపులో భాగంగా టాటా మోటార్స్ తన మొత్తం కార్ల శ్రేణిపై ఆకర్షణీయమైన ఆఫర్లను ప్రకటించింది. మోడళ్లను బట్టి వినియోగదారులు రూ. 2 లక్షల వరకు ప్రయోజనాలను పొందవచ్చు. ఈ ఆఫర్ సెప్టెంబర్ 30, 2025 వరకు మాత్రమే అందుబాటులో ఉంటుంది.సెప్టెంబర్ 22 నుండి జీఎస్టీ రేట్లలో మార్పు అమలులోకి రావడంతో, దేశంలోని ఆటో డీలర్‌షిప్‌లు మరింత రద్దీగా మారాయి. ఆన్‌లైన్ బుకింగ్‌లలో కూడా పెద్ద పెరుగుదల కనిపించింది. చిన్న కార్లు అతిపెద్ద ధర తగ్గింపులను చూశాయి. ఇది చిన్న, మధ్యస్థ కార్ల విభాగాలలో వినియోగదారుల ఆసక్తిని గణనీయంగా పెంచింది.టాటా బెస్ట్ సెల్లింగ్ SUV అయిన నెక్సాన్ ఈ ప్రయోజనాలను ఎక్కువగా పొందుతుంది. జీఎస్టీ మినహాయింపు, పండుగ




డిస్కౌంట్లను జోడించిన తర్వాత నెక్సాన్ ధర రూ. 1.55 లక్షల వరకు తగ్గించింది. దీనికి అదనంగా కంపెనీ రూ. 45,000 పండుగ ప్రయోజనాలను కూడా అందిస్తోంది. అందుకే ఈ నెలలో నెక్సాన్ కొనుగోలు చేసే వారు మొత్తం రూ. 2 లక్షల వరకు ఆదా చేయవచ్చు.

---

# స్పోర్ట్స్

## లిటన్ దాస్‌కు విశ్రాంతి.. బంగ్లాదేశ్ టీ20 స్క్వాడ్‌లో సౌమ్యా సర్కార్..!

పదిహేడ్ సీజన్ ఆసియా కప్‌లో ఫైనల్ ఆడే అవకాశాన్ని చేజార్చుకున్న బంగ్లాదేశ్ మరో సిరీస్‌కు రెడీ అవుతోంది. సూపర్ 4 చివరి పోరులో పేతేశంలా ఓడిన బంగ్లా పొట్టి సిరీస్‌లో అఫ్గనిస్థాన్ తో తలపడనుంది. అయితే.. ఈ సిరీస్‌కు కెప్టెన్ లిటన్ దాస్ దూరమయ్యాడు. గాయం నుంచి కోలుకోని కారణంగా జకీర్ అలీ సారథిగా ఎంపికయ్యాడు. ఆదివారం 15 మందితో కూడిన బృందాన్ని ఎంపిక చేశారు సెలెక్టర్లు.ఆసియా కప్ స్క్వాడ్‌తోనే బంగ్లాదేశ్ అఫ్గనిస్థాన్‌తో మూడు మ్యాచ్‌ల పొట్టి సిరీస్ ఆడనుంది. మెగా టోర్నీలో శ్రీలంక, అఫ్గనిస్థాన్‌ను ఓడించడంతో అదే బృందాన్ని కొనసాగించాలని సెలెక్టర్లు భావించారు. అయితే.. సారథి లిటన్ దాస్ కోలుకోనందున అతడి స్థానంలో అనుభవజ్ఞుడైన సౌమ్యా సర్కార్‌ను తీసుకున్నారు సెలెక్టర్లు. అక్టోబర్ 2 షార్జా వేదికగా బంగ్లా, కాబూలీ టీమ్ మధ్య తొలి మ్యాచ్ జరుగనుంది. అక్టోబర్ 3న రెండో టీ20, అక్టోబర్ 5వ తేదీన మూడో 20 నిర్వహించనున్నారు.గాయం కారణంగా లిటన్ దాస్ ఆసియా కప్ చివరి రెండు మ్యాచ్‌లకు




దూరమయ్యాడు. ఎంఆర్ఐ స్కాన్ తీయగా అతడి పొత్తికడుపు కండరాల్లో ఒకటి తీవ్రంగా దెబ్బతిన్నదని వైద్యులు గుర్తించారు. ప్రస్తుతం లిటన్ కోలుకునే దశలో ఉన్నాడు. బంగ్లాదేశ్ బోర్డు వైద్య బృందం అతడి ఆరోగ్యాన్ని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తోంది. సో.. అతడు అఫ్గనిస్థాన్‌తో సిరీస్‌కు దూరమయ్యాడు అని ఫిజియో బైదుల్ ఇస్లాం ఖాన్ వెల్లడించాడు.

**బంగ్లాదేశ్ స్క్వాడ్ :** జకీర్ అలీ(కెప్టెన్), తంజిద్ హసన్, పర్వేజ్ హొసేన్, సైఫ్ హసన్, తౌహిద్ హ్రిదయ్, షమీమ్ హొసేన్, సౌమ్యా సర్కార్, నురుల్ హసన్, రిషద్ హొసేన్, మెహిదీ హసన్, నసుమ్ అహ్మద్, తస్కిన్ అహ్మద్, తంజిమ్ హసన్, ముస్తాఫిజుర్, షోరిఫుల్ ఇస్లాం, మొహమ్మద్ సైఫుద్దీన్.

## కామెంటరీ బాక్స్‌లోనూ మహిళలే.. మిథాలీ, అంజుమ్ చోప్రాకు ఛాన్స్

మహిళల వన్డే ప్రపంచ కప్ పోటీలకు కౌంట్‌డౌన్ మొదలైంది. మరో రెండు రోజుల్లో అహ్మదాబాద్ స్టేడియం వేదికగా మెగా టోర్నీ ప్రారంభం కానుంది. మహిళా సాధికారితను చాటేలా ఈ ప్రపంచకప్‌ను నిర్వహించాలని అంతర్జాతీయ క్రికెట్ మండలి భావిస్తోంది. అందుకే.. ఇప్పటికే పూర్తిగా మహిళా అంపైర్లు, రిఫరీలతో కూడిన బృందాన్ని ఎంపిక చేసింది. ఇప్పుడు కామెంటేటర్స్‌గానూ అతివలకే పెద్ద పీట వేసింది ఐసీసీ. భారత వెటరన్ మిథాలీ రాజ్‌తో పాటు పలువురు మాజీ క్రికెటర్లు తమదైన వ్యాఖ్యానంతో అభిమానులను అలరించనున్నారు. భారత్, శ్రీలంక ఆతిథ్యమిస్తున్న వరల్డ్ కప్ పోటీలతో మహిళా క్రికెట్‌లో కొత్త అధ్యాయం మొదలపెట్టింది ఐసీసీ. విజేతలకు ఇచ్చే ప్రైజ్‌మనీని భారీగా పెంచడమే కాకుండా పూర్తిగా మహిళా బృందంతో కూడిన



అంపైర్లు, రిఫరీలను ఎంపికచేసింది. ఇక కామెంటరీ బాక్స్‌లోనూ మహిళలకే అధిక ప్రాధాన్యం ఇచ్చింది. ఈసారి మెగా టోర్నీ మ్యాచ్‌ల సందర్భంగా మాజీ క్రికెటర్లు తమదైన విశ్లేషణతో సందడి చేయనున్నారు. ఇందులో టీమిండియా మాజీలు మిథాలీ రాజ్, సనా మిర్, అంజుమ్ చోప్రా ఒకు చోటు దక్కింది. వరల్డ్ కప్ విజేతలైన మెల్ జోన్స్, ఇషా గుహ, స్టేసీ అన్ కింగ్, జులియా ప్రైస్‌కూడా కామెంటరీ ప్యానెల్‌లో ఉన్నారు.స్వదేశంలో వరల్డ్ కప్ మ్యాచ్‌లను వీక్షించడం నిజంగా గొప్ప అనుభూతి. ప్రపంచ క్రికెట్లో ఇదొక వేడుక మాత్రమే కాదు భావితరం అమ్మాయిలకు స్ఫూర్తిగా నిలిచే టోర్నీ. మాజీ క్రికెటర్‌గా ప్రపంచ కప్‌లో భాగం కావడంచాలా సంతోషంగా ఉంది. కామెంటరీ బాక్స్ నుంచి ఆటకు సంబంధించిన అప్‌డేట్స్ పంచుకునేందుకు ఉత్సాహంగా ఎదురుచూస్తున్నా' అని మిథాలీ వెల్లడించింది.ప్రపంచ కప్ కామెంటేటర్స్ బృందంలోకి వరల్డ్ కప్ హీరోలను తీసుకుంది ఐసీసీ. వీళ్లలో దినేశ్ కార్తిక్, ఆరోన్ ఫించ్, కార్లోస్ బ్రాత్‌వైట్ వంటి పలువురు దిగ్గజ ఆటగాళ్లు ఉన్నారు. అలానే.. రెగ్యులర్ కామెంటేటర్లు కటే మార్టిన్, ఇయాన్ బిషప్, నటాష ఫరంట్, రస్సెల్ అర్నాల్డ్.. నటాలీ జెర్మనోస్, అలాన్ విల్కిన్స్, కాస్ నాయుడు, రౌనక్ కపూర్, జతిన్ సప్రూలు సైతం తమ కామెంటరీతో ఫ్యాన్స్‌ను అలరించనున్నారు.

## టీ20ల్లో చరిత్ర సృష్టించిన నేపాల్.. వెస్టిండీస్‌పై ఘన విజయం



షార్జా

నేపాల్ క్రికెట్ జట్టు చరిత్ర సృష్టించింది. షార్జా వేదికగా జరిగిన టీ20 మ్యాచ్‌లో వెస్టిండీస్‌ను 19 పరుగుల తేడాతో మట్టికరిపించింది. దీంతో ఐసీసీలో టెస్టు హోదా కలిగిన ఓ జట్టుపై తొలిసారిగా విజయం సాధించిన రికార్డుల్లోకెక్కింది. 3 మ్యాచుల టీ20 సిరీస్‌లో భాగంగా శనివారం ఇరు జట్లు తొలి మ్యాచ్‌లో తలపడ్డాయి. మొదట బ్యాటింగ్ చేసిన నేపాల్ 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 148 రన్స్ చేసింది. అనంతరం స్వల్ప లక్ష్యాన్ని ఛేదించేందుకు అష్టకష్టాలు పడిన విండీస్ జట్టు.. నేపాల్ బౌలర్లను ఎదుర్కోలేక 129 పరుగుల వద్ద చతికలబడింది. దీంతో 19 పరుగుల తేడాతో కరీబియన్ జట్టుపై హిమాలయ దేశం విజయం సాధించింది. దీంతో మూడు మ్యాచ్‌ల సిరీస్‌లో 1-0తో లీడ్‌లో నిలిచింది.నేపాల్ కెప్టెన్ రోహిత్ పౌడెల్ ఆల్‌రౌండ్‌తో షోతో అదరగొట్టాడు. 35 బాల్స్‌లో 38 పరుగులు చేసి టాప్ స్కోరర్‌గా నిలిచిన పౌడెల్.. 3 ఓవర్లు వేసి ఒక వికెట్ పడగొట్టాడు. ఛేజింగ్‌లో నేపాల్‌కు వెస్టిండీస్ ఏ దశలో పోటీ నివ్వలేకపోయింది. రెండో ఓవర్‌లోనే 5 రన్స్ వద్ద ఓపెనర్ కైల్ మేయర్స్ వికెట్ కోల్పోయిన విండీస్ జట్టు మళ్లీ కోలుకోలేకపోయింది. క్రమం తప్పకుండా వికెట్లు కోల్పోయి ప్రత్యర్థికి మ్యాచ్‌ను సమర్పించుకుంది. కాగా, ఈ విజయాన్ని ఇటీవల జెన్-జెడ్ ఆందోళనల్లో మరణించిన వారికి అంకితమిస్తున్నట్లు నేపాల్ కెప్టెన్ పౌడెల్ ప్రకటించాడు.